IRS PUBLICATIONS
e-mail: irspublications123@gmail.com
https://epaper.suryavastavam.com

Truth of News
సూర్య వాస్తవం
http://www.suryavastavam.com

శనివారం | 15 జూన్ 2024 | తిరుపతి

సంపుటి 1 | సంచిక 11
పేజీలు 8+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Tirupati, Guntur, Nellore, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi



న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి

# పాలనపై దృష్టి సారించిన చంద్రబాబు



- 18న కేబినేట్‌లో పలు అంశాలపై చర్చ
- అసెంబ్లీ సమావేశాలను ఖరరారు చేసే యోచన

అమరావతి, జూన్ 14 (సూర్య వాస్తవం): రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ నేతృత్వంలోని ఎన్డీఏ కూటమి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడంతో ఇక పాలనను పట్టాలకు ఎక్కించేందుకు కసరత్తు చేస్తున్నారు. తొలిదశలో ఇచ్చిన హామీల మేరకు సిఎం నారా చంద్రబాబు నాయుడు పలు పథకాలకు సంతకాలు చేశారు. నాలుగోసారి ముఖ్యమంత్రిగా చంద్రబాబు బాధ్యతలు స్వీకరించగా, మంత్రివర్గాన్ని కూడా ఏర్పాటు చేశారు. ఈ క్రమంలోనే పలు కీలక నిర్ణయాలు తీసుకునే దిశగా ప్రభుత్వం ముందడుగు వేస్తోంది. ఈ నెల 18న మంత్రివర్గ సమావేశాన్ని ఏర్పాటు చేయనున్నట్లు తెలుస్తోంది. ఈ కేబినెట్ భేటీలో పలు కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉందని తెలుస్తోంది. ముఖ్యంగా ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలకు సంబంధించి మంత్రివర్గ సమావేశంలో చర్చించే అవకాశం ఉంది. అలాగే ఈ నెల 19న అసెంబ్లీ సమావేశాలు నిర్వహించేందుకు కూడా ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. ఇప్పటికే మంత్రులుగా పలువురు బాధ్యతలు స్వీకరించారు. వీరికి శుక్రవారం శాఖలను కేటాయించే అవకాశం ఉందని చెబుతున్నారు. ఇప్పటివరకు వస్తున్న సమాచారం ప్రకారం జనసేన అధినేత పవన్ కళ్యాణ్ కు డిప్యూటీ సీఎంతోపాటు గ్రామీణాభివృద్ధి శాఖ బాధ్యతలు అప్పజెప్తారని చెబుతున్నారు. అలాగే నారా లోకేష్‌కు గతంలో మాదిరిగానే ఐటీతోపాటు అర్బన్ మంత్రిత్వ శాఖను కట్టబెట్టే అవకాశం ఉంది. మిగిలిన మంత్రులకు వారి సామర్థ్యాన్ని బట్టి శాఖలను చంద్రబాబు నాయుడు అప్పగిస్తారని చెబుతున్నారు. గురువారం సాయంత్రం నాటికి శాఖల కేటాయింపు పక్రియ పూర్తయ్యే అవకాశం ఉందని అనుకున్నారు. కానీ శాఖలను ప్రకటించలేదు. తెలుగుదేశం నేతృత్వంలోని కోటను రాష్ట్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన నేపథ్యంలో కొన్ని కీలక మార్పులు దశగా అడుగులు వేస్తున్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలోనే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అమలు చేసిన పలు పథకాల 2లో


# అనుకున్నట్లుగానే పవన్ కళ్యాణ్ డిప్యూటి సిఎం

## పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, అటవీ శాఖలు



అమరావతి,జూన్ 14 (సూర్య వాస్తవం): అనుకున్నట్లుగానే పవన్ కల్యాణ్ డిప్యూటి సిఎంగా తను కోరుకున్న పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, అటవీ, పర్యావరణం, సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖలను సాధించారు. ఇటీవల ప్రధానమంత్రి 2లో

# విద్యార్థులు, యువతకు అవకాశాలు అవసరమైన మేరకు స్కిల్ శిక్షణ



అమరావతి, జూన్ 14 (సూర్య వాస్తవం): మన విద్యార్థులు, యువత కోసం ప్రపంచ వ్యాప్తంగా ఉన్న అవకాశాలను అన్వేషించాలని భావిస్తున్నాం. ఇంట్లో ఉంటూ పనిచేసుకునే రిమోట్ ఉద్యోగాలు అందుబాటులో ఉంటే చదువుకుంటూనే పనిచేసుకునే వీలుంటుంది. దీనికోసం మండల కేంద్రాలు, పట్టణాల్లో కొన్ని రిమోట్ వర్క్‌స్టేషన్లు ఏర్పాటు చేయాలనుకుంటున్నాం. ఇంట్లో.. లేదా అక్కడికి వెళ్లి పనిచేసుకోవచ్చు. ఉద్యోగవకాశాలు పెంచడమే మా మొదటి లక్ష్యం అని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అన్నారు. నైపుణ్యగణన దస్త్రంపై సంతకం చేసిన తర్వాత ఆయన... తద్వారా లబ్ధిపొందే విద్యార్థులు, యువతతో కాసేపు ముచ్చటించారు. అందరికీ ఐటీ అంటే ఆసక్తి ఉండదు. హోటల్ మేనేజ్‌మెంట్, ఫిల్మ్ మేకింగ్ వంటి ఇతర రంగాల్లోనూ అవకాశాలు అందుకునేలా యువతను ప్రోత్సహించాలని కొందరు కోరారు. ఇది చాలా మంచి ఆలోచన. ఉదాహరణకు పవన్‌కల్యాణ్‌కు ఆయన అన్నయ్య చిరంజీవి కొంత నటన నేర్పించారు. దాన్ని అందిపుచ్చుకుని ఆయన స్వయంకృషితో పైకి ఎదిగారు. అందరికీ 2లో

# ముఖ్యమంత్రి ఆలోచనలను ఆచరణలో పెడదాం

2లో

– రాష్ట్ర సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి



# కృష్ణా జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం

- కంటెయినర్‌ను ఢీకొన్న లారీ..ఆరుగురు దుర్మరణం
- క్షతగాత్రులకు మంత్రి కొల్లు రవీంద్ర పరామర్శ
- మృతుల కుటుంబాలకు 5లక్షల చొప్పున సాయం ప్రకటన



విజయవాడ,జూన్ 14 (సూర్య వాస్తవం) : కృష్ణా జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. శుక్రవారం తెల్లవారుజామున 5 గంటలకు కృత్తివెన్ను మండలం సీతనపల్లి వద్ద హైవేపై లారీ, కంటైనర్ ఢీకొన్నాయి. లారీ కృష్ణా జిల్లా బంటుమిల్లి వైపు, కంటైనర్ పుదుచ్చేరి నుంచి భీమవరం వైపు వెళ్తుండగా ఈ ప్రమాదం చోటు చేసుకుంది. ఈ ఘటనలో ఆరుగురు మృతి చెందారు. మృతుల్లో ఇరు వాహనాల డ్రైవర్లతో పాటు మరో నలుగురు ఉన్నారు. ఘటనాస్థలంలోనే ఐదుగురు చనిపోగా.. ఆస్పత్రికి తరలిస్తుండగా మరొకరు మృతిచెందారు. మృతులను కాకినాడ జిల్లా గొర్రిపూడి గ్రామానికి చెందిన గండి ధర్మవర ప్రసాద్ (27), అమలాపురానికి చెందిన పేసింగు కనకరాజు (34), కాత్రేనికోనకు చెందిన చింతా లోవరాజు (32), మాగపు సోమరాజు (30), ఎస్ యానాంకు చెందిన రేవు నాగభూషణం (26), తమిళనాడుకు చెందిన కంటైనర్ డ్రైవర్ అయ్యప్పన్ (42)గా గుర్తించారు. ప్రమాద సమయంలో కృష్ణా జిల్లా బంటుమిల్లి వైపు వెళ్తున్న లారీలో డ్రైవర్‌తో పాటు 10 మంది ప్రయాణికులున్నారు. కంటైనర్‌లో డ్రైవర్‌తో పాటు ఓ ప్రయాణికుడు ఉన్నారు. కర్రల లోడ్‌తో వెళ్తున్న ట్రాక్టర్‌ను తప్పించబోయి ప్రమాదం జరిగినట్లు సమాచారం. చేపలు పట్టేందుకు వెళ్తూ వీరంతా ప్రమాదానికి గురైనట్లు పోలీసులు వెల్లడించారు. మృతదేహాలను మచిలీపట్నం ఆసుపత్రికి తరలించారు. కారు డ్రైవర్ నిద్ర మత్తులో ఉన్నాడో లేదంటే మరో కారణమో కానీ జాతీయ రహదారిపై కంటైనర్‌ను ఢీకొట్టాడు. కృత్తివెన్ను మండలం సీతనపల్లి దగ్గర ఘటన చోటు చేసుకుంది. క్షతగాత్రులను మచిలీపట్నం ఆస్పత్రికి తరలించారు. మృతులంతా తాళ్లరేవు వాసులుగా గుర్తించడం జరిగింది.మచిలీపట్నం ప్రభుత్వ ఆసుపత్రిలో కృత్తివెన్ను రోడ్డు ప్రమాద క్షతగాత్రులను మంత్రి కొల్లు రవీంద్ర పరామర్శించారు. మృతుల కుటుంబాలకు ముందస్తుగా రూ.5లక్షలు ఎక్స్‌గ్రేషియా ప్రకటించారు. శుక్రవారం తెల్లవారుజామున కంటైనర్, 2లో

# ఎపి టిడిపి కొత్త అధ్యక్షుడిగా పల్లా

## చంద్రబాబును కలిసి కృతజ్ఞతలు తెలిపిన శ్రీనివాసరావు



అమరావతి, జూన్ 14 (సూర్య వాస్తవం) : ఆంధ్రప్రదేశ్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడిగా పల్లా శ్రీనివాసరావును నియమించారు. ఇప్పటి వరకు అధ్యక్షుడిగా ఉన్న అచ్చన్నాయుడు మంత్రివర్గంలో చేరడంతో పల్లాను నియమించారు. ఈ మేరకు టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు శుక్రవారం అధికారికంగా ప్రకటించారు. టీడీపీ అధ్యక్షుడిగా తనను ప్రకటించడంతో నేడు పల్లా శ్రీనివాసరావు చంద్రబాబును కలిశారు. పల్లాకు చంద్రబాబు అభినందనలు తెలిపారు. ఇటీవల జరిగిన ఏపీ సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్సీపీ అభ్యర్థి గుడివాడ అమర్‌నాథ్‌పై భారీ మెజార్టీతో పల్లా శ్రీనివాసరావు గెలుపొందారు. రాష్ట్రంలో అత్యధికంగా 95,235 ఓట్ల తేడాతో పల్లా గెలుపొందారు. ఈ నేపథ్యంలో బీసీ-యాదవ వర్గానికి చెందిన పల్లాను చంద్రబాబు ఎంపిక చేశారు. ఇప్పటి వరకు ఏపీ టీడీపీ అధ్యక్షుడిగా అచ్చెన్నాయుడు వ్యవహరించిన విషయం తెలిసిందే. అచ్చెన్నాయుడు మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసి, బాధ్యతలు చేపట్టడంతో టీడీపీ అధ్యక్షునిగా వేరే వారిని నియమించాలని చంద్రబాబు ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. ఇప్పుడు పల్లా శ్రీనివాసరావును నియమించడంతో టీడీపీ కేడర్ అభినందనలు చెబుతున్నారు.

# రైతన్నకు సేవ చేసే భాగ్యం కల్పించిన చంద్రబాబుకు కృతజ్ఞతలు: మంత్రి

అమరావతి, జూన్ 14 (సూర్య వాస్తవం) : మంత్రులకు శాఖల కేటాయింపులో భాగంగా కింజరాపు అచ్చెన్నాయుడికి వ్యవసాయ శాఖ అప్పగించారు. దీనిపై అచ్చెన్నాయుడు స్పందించారు. “నాపై నమ్మకంతో అత్యంత కీలకమైన వ్యవసాయ శాఖ మంత్రిగా నన్ను నియమించినందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుగారికి కృతజ్ఞతలు. అందరికీ అన్నం పెట్టే అన్నదాతకు సేవ చేసే అవకాశం కల్పించినందుకు ధన్యవాదాలు. చంద్రబాబు నాయుడు గారు నాకు అప్పగించిన బాధ్యతను అంతఃకరణ శుద్ధితో నిర్వహించి ప్రతిక్షణం రైతన్నల సంక్షేమానికి, రాష్ట్ర వ్యవసాయాభివృద్ధికి పాటుపడతా.గత టీడీపీ ప్రభుత్వ హయాంలో రైతులకు అందించిన సబ్సిడీ యంత్రాలు, యంత్ర పరికరాలు, మైక్రో ఇరిగేషన్ వంటి అన్ని పథకాలు పునరుద్ధరిస్తాం. రాష్ట్ర వ్యవసాయ రంగాన్ని దేశంలోనే అగ్రగామిగా నిలిపేందుకు నా వంతు కృషి చేస్తా” అంటూ అచ్చెన్నాయుడు వివరించారు.

# సంపాదకీయం

## రక్తదానం చేయండి.. ప్రాణదాతలు కండి

జూన్ 14 ప్రపంచ రక్తదాన దినోత్సవం సందర్భంగా స్వచ్ఛందంగా రక్తదానం చేస్తున్న రక్తదాతలు అందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు. ప్రపంచ రక్త దాన దినోత్సవం సందర్భంగా ప్రత్యేక కథనం.. ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా రక్తదానం చేయాలి ప్రభుత్వ, ప్రైవేటు రక్తనిల్వలు చాలా వరకు రాష్ట్ర వ్యాప్తంగా రక్తనిల్వలు ప్రతి బ్లడ్ బ్యాంక్ లో తగ్గిపోయాయి. కొన్ని సంవత్సరాలుగా ప్రముఖ సినీ నటుడు కొణిదెల చిరంజీవి బ్లడ్ బ్యాంకు ఏర్పాటు చేసి అందరికీ ఉచితంగా రక్తదానం అందించిన సంఘటనలు ఎన్నో ఉన్నాయి. రక్తం లేని పరిస్థితుల్లో ఆక్సిడెంట్ పేషెంట్లు క్యాన్సర్ పేషెంట్లు గర్భిణీ మహిళలు రక్తహీనతతో బాధపడుతున్న మహిళలు డయాలసిస్ పేషెంట్లు ఎంతోమంది తలసే మియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారులు ఉన్నారు. రక్తదాతలు దొరకక ఎన్నో అవస్థలు పడుతు న్నారు. మనం ఒకసారి స్వచ్ఛందంగా మీ దగ్గరలో ఉన్న ప్రభుత్వ లేదా ప్రైవేటు బ్లడ్ నందు రక్తదా నం చేయాలి. అలాగే చేయించాల్సిన అవసరం కూడ ఉందని, ప్రతి ఒక్కరూ భావించాల్సిన అవసర రం వచ్చింది. శరీరంలో కాకుండా ప్రపంచంలోని ఏ ప్రముఖ ప్రయోగశాలలో కూడా తయారు చేయలేని అత్యంత అరుదైన పదార్థం రక్తం.. అంత విలువైన పదార్థమైన రక్తాన్ని చాలామంది సేవా భావంతో చాలా ఈజీగా దానం చేసేస్తున్నారు. వాళ్ళందరికీ హ్యాట్సాఫ్. కానీ అంతే విలువైన రక్తాన్ని చాలా మంది ఒక్క ఫోన్ కాల్ తో పొందుతున్నారు. అలాంటి వాళ్ళకి మా ప్రశ్న.. "మీరెప్పుడైనా రక్త దానం చేశారా??" మీరే కాదు బాస్ సాయం పొందుతున్న వారిలో 30 శాతం మంది కూడా రక్తదా నం చేయరు. ఒకరి దగ్గర పిండేయడానికి రెడీ అయిపోతున్నారు కానీ మీరు మాత్రం పిండిరవికో వదలలేదు.. ఎవరికైనా రక్తం అవసరం అయితే ఇలాంటి సేవలు అందిస్తున్న వారు వెంటనే గుర్తుకు వస్తారు. కానీ మన శరీరంలో ఉంది కూడా ఆ రక్తమే అని మీకు ఎందుకు గుర్తుకు రాదు.. అక్కడ ఏమీ వాటర్ ప్లాంట్స్ లాగా బ్లడ్ ప్లాంట్స్ లేవు లీటర్లు లీటర్లు లాగేయడానికి.. వాళ్ళు మాత్రం ఎన్ని సార్లని ఇస్తారు.. ఎంతమందికి ఇస్తారు..? ప్రతి ఒక్కరూ ఆలోచించాల్సిన సమయం ఇది.. ఎదుట వ్యక్తితో ఎలాంటి బంధం లేకున్నా కొంత మంది ముందుకు వచ్చి రక్తం ఇస్తున్నారు..కానీ బంధం ఉన్న వారు మాత్రం రక్తం అవసరం వస్తే ఆ కొంతమంది కోసమే వెతుకుతున్నారు తప్పితే ముం దుకు వచ్చి రక్తం ఇవ్వడం లేదు. ఎవరూ లేని వారు అయితే పర్లేదు.. అందరూ ఉన్న వారు కూడా అలానే చేస్తున్నారు..నాన్నకో, అమ్మకో, భార్యకో కష్టం వచ్చినప్పుడు ఆ సమయంలో మీరే రక్తం ఇవ్వొచ్చు కదా అని ఎవరూ అడగరు.. కానీ ఆ కష్టం తీరినప్పుడు ఒక థాంక్స్ చెప్పి వదిలేయకుండా అన్నా ఈసారి అవసరం అయితే చెప్పు మేము కూడా ఎవరికైనా రక్తం ఇస్తాం అని చెప్పి ఫోన్ నం బర్ ఇస్తే ఎంత బాగుంటుంది.. అలా కాకపోయినా మీ చుట్టుపక్కల వారిలో ప్రేరణ నింపి వాళ్ళ చేత రక్తదానం చేయించినా మీరు పొందిన సాయానికి ఒక సార్ధకం ఉంటుంది. సాయం పొందడం తప్పు కాదు.. సాయం చేయకపోవడం తప్పు.. బయట చాలా మంది రక్తం ఇస్తున్నారు అంటే వాళ్ళకి ఎక్కువైపోయో, అదొక సరదానో కాదు.. సమాజం మీద వాళ్ళకున్న బాధ్యత అది.. కానీ సాయం పొందుతున్న వారికి ఆ బాధ్యత ఉండదు లేదు ఎందుకో మరి?.. అందరూ ఆలోచిం చాలి.. సాయం పొందిన ప్రతి ఇంట్లో కనీసం ఒకరు ఇచ్చినా మన సమాజంలో లో రక్త నిల్వల కొరత ఉండదు. "మన ఇంట్లో ఆపద వచ్చి ఈ సమయంలో ఎవరైనా సాయం చేస్తే బాగున్ను అని మీరు అనుకున్న ప్పుడు.. వేరే ఇల్లు ఆపదలో ఉంటే మీరే ఎందుకు సాయపడకూడదు. బాగా ఆలోచించండి పెద్ద లారా విజ్ఞత గల వారా సమాజంలో ఉన్న ప్రతి ఒక్కరు మేల్కొనాలి..


ఎస్.జయప్రకాశ్
సీనియర్ జర్నలిస్ట్, నంద్యాల

## జీహెచ్ఎంసి పరిధిని పెంచవద్దు

హైదరాబాద్ జూన్ 14 (సూర్య వాస్తవం): కాంగ్రెస్ ప్రభుత్వం హైదరాబాద్ జీహెచ్ఎంసీ పరిధిని పెంచే ప్రతిపాదనను బీజేపీ పార్టీ వ్యతిరేకిస్తుందని, తద్వారా రంగారెడ్డి జిల్లా ఉనికి దెబ్బతినే ప్రమాదం పొంచి ఉందని బీజేపీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు, బొక్క నర్సింహారెడ్డి. రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు మల్లారెడ్డిలు అన్నారు. ఈ మేరకు హిమాయత్ నగర్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ 21 మున్సిపాలిటీలు, 7 కార్పొరేషన్ జీహెచ్ఎంసీ విలీనం చేయాలనీ చూస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిపాదనను వెనక్కి తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. జీహెచ్ఎంసీ పరిధిని పెంచాలనే ప్రభుత్వ ప్రతిపాదనను తాము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని వారు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ముస్లింల ప్రాబల్యం కొనసాగడానికి జీహెచ్ఎంసిలో మున్సిపాలిటీలను, కార్పొరేషన్లు విలీనం చేయడానికి అధికారులు పూనుకుంటున్నారని ఆరోపించారు. జీహెచ్ఎంసీ పరిధిని విస్తరిస్తే హైదరాబాద్ చుట్టు ఉన్న గిరి, మేడ్చెల్ జిల్లాలో అభివృద్ధి కుంటుపడుతుందని అన్నారు. చెరువులు, కుంటలు కబ్జాలకు గురైయ్యే ప్రమాదం ఉందన్నారు. గతంలో జీహెచ్ఎంసీ ఏర్పాటు చేసేముందు తాము వ్యతిరేకించామని వారు అన్నారు. ప్రభుత్వం పన్నులు వసూలు చేసేందుకు, మజ్లిస్ను సంతృప్తి పరిచేందుకు ఈ నిర్ణయం తీసుకుందని వారు ఆరోపించారు. ఈ నిర్ణయం రాజకీయకోణం మాత్రమే అన్నారు. ఈ అశాస్త్రీయమైన నిర్ణయాన్ని ప్రజలు వ్యతిరేకిస్తున్నారని అన్నారు. గతంలో జీహెచ్ఎంసీని ఏర్పాటు చేసి హైటెక్ సిటీ లాంటి ప్రాంతాలను మాత్రమే అభివృద్ధి చేసి హైదరాబాద్ను అభివృద్ధి చేశామని చెప్పారాని విమర్శించారు. జిహెచ్ఎంసీల విలీనం వల్ల ప్రజలకు ఎలాంటి ప్రయోజనం లేదని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. హైదరాబాద్ జీహెచ్ఎంసీని విస్తరించే మానుకోవాలని లేని పక్షంలో అన్ని రాజకీయ పార్టీలని కలుపుకుని అడ్డుకుంటామని, దీంతో పాటు లీగల్గా ఎదుర్కొంటామని వారు హెచ్చరించారు.

## తిరుమలలో ఘనంగా ప్రపంచ రక్తదాతల దినోత్సవం




తిరుమల, జూన్ 14 (సూర్య వాస్తవం) : ప్రపంచ రక్తదాతల దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం తిరుమలలోని అశ్విని ఆసుపత్రిలో భక్తులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేశారు. ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు మొత్తం 14 మంది భక్తులు రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో అశ్విని ఆసుపత్రి సివిల్ సర్జన్ డాక్టర్ కుసుమ కుమారి, డిప్యూటీ సివిల్ సర్జన్ డాక్టర్ సుబ్బారెడ్డి, హెడ్ నర్స్ శ్రీమతి సావిత్రి, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# నీట్ యూజీ అంశంపై సీబీఐ విచారణకు డిమాండ్..

## కేంద్రం, ఎన్టీఏకి సుప్రీంకోర్టు నోటీసులు

న్యూ ఢిల్లీ జూన్ 14 (సూర్య వాస్తవం) : దేశవ్యాప్తంగా ఎంబీబీఎస్, బీడీఎస్ తదితర మెడికల్ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించిన జాతీయ అర్హత, ప్రవేశ పరీక్ష నీట్ యూజీ 2024 పరీక్షల్లో అక్రమాలు జరిగాయనే ఆరోపణలు వెల్లువెత్తుతున్న విషయం తెలిసిందే. ఈ ఏడాది జరిగిన నీట్ పరీక్షలో 1563 మంది విద్యార్థులకు అదనంగా గ్రేస్ మార్కులు వచ్చాయి. దీనిపై విద్యార్థి సంఘాలు తీవ్ర అనుమానాలు వ్యక్తం చేశాయి. నీట్ పరీక్ష నిర్వహణ, ఫలితాల్లో అవకతవకలపై సీబీఐచే విచారణ జరిపించాలని డిమాండ్ చేశాయి. ఈ మేరకు సుప్రీంకోర్టులో పిటిషన్ వేశాయి. ఈ పిటిషన్పై సర్వోన్నత న్యాయస్థానం శుక్రవారం విచారణ జరిపింది. ఈ పిటిషన్పై రెండు వారాల్లోగా తమ స్పందన తెలియజేయాలని కేంద్ర ప్రభుత్వం, నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ కి సుప్రీం నోటీసులు జారీ చేసింది. వీటితోపాటు సీబీఐ, బీహార్ ప్రభుత్వానికి కూడా నోటీసులిచ్చింది. అనంతరం తదుపరి విచారణను జులై 8కి వాయిదా వేసింది. నీట్ పరీక్షకు సంబంధించి దాఖలైన ఇతర పెండింగ్ పిటిషన్లతో కలిపి దీన్ని విచారిస్తామని స్పష్టం చేసింది. అప్పటి లోపు వివరణాత్మక స్పందన తెలియజేయాలని కేంద్ర ప్రభుత్వం, ఎన్టీయేకి స్పష్టమైన ఆదేశాలు ఇచ్చింది. ఈ ఏడాది నీట్ ప్రవేశ పరీక్ష మే 5న దేశవ్యాప్తంగా జరిగిన వదిషయం తెలిసిందే. దాదాపు 24 లక్షల మంది అభ్యర్థులు పరీక్ష రాశారు. అయితే, 2019 నుంచి ఎన్నడూ లేనివిధంగా ఈసారి ఏకంగా 67 మందికి 720కి 720 మార్కులు రావడం, టాపర్లుగా నిలవడంతో నీట్ పరీక్షలో అవకతవకలు జరిగాయనే ఆరోపణలు మొదలయ్యాయి. ఇప్పటివరకు నీట్ యూజీలో ఒక్కసారి కూడా ముగ్గురికి మించి టాపర్లు లేరు. 2019, 2020లో ఒక్కొక్కరు చొప్పున టాపర్లుగా నిలిచారు. 2021లో ముగ్గురు, 2022లో ఒక్కరు, 2023లో ఇద్దరు టాప్ స్కోరు సాధించారు. కానీ, ఈసారి అసాధారణ రీతిలో 67 మంది టాపర్లుగా నిలవడం, వీరిలో హర్యానాలో ఒకే సెంటర్లో పరీక్ష రాసిన ఆరుగురు ఉన్నారనే వార్తలు రావడం పట్ల విద్యార్థులు, తల్లిదండ్రుల్లో అనుమానాలు మొదలయ్యాయి. ఈ అంశంపై విద్యార్థులు దేశవ్యాప్తంగా పలు చోట్ల ఆందోళనలు చేపట్టారు. ఈ క్రమంలోనే 1563 మంది విద్యార్థులకు కేటాయించిన గ్రేస్ మార్కులను రద్దు చేస్తున్నట్లు కేంద్రం స్పష్టం చేసింది. ఈ మేరకు గురువారం సుప్రీంకోర్టుకు తెలిపింది. 'పరీక్ష సమయంలో కోల్పోయిన సమయం వల్ల గ్రేస్ మార్కులు పొందిన 1563 మంది విద్యార్థుల స్కోర్ కార్డులను రద్దు చేయాలని కమిటీ నిర్ణయించింది. వారికి రీ-టెస్ట్లో పాల్గొనే అవకాశం కల్పిస్తాం. ఆ తర్వాతే కౌన్సెలింగ్ ఉంటుంది. ఒకవేళ మళ్లీ పరీక్ష రాయకూడదని అనుకునే వారు.. గ్రేస్ మార్కులు లేకుండా ఒరిజినల్ మార్కులతో జులై 6 నుంచి ప్రారంభమయ్యే కౌన్సెలింగ్కు వెళ్లొచ్చు' అని సుప్రీం కోర్టుకు కేంద్రం వెల్లడించింది.

## ఆరోగ్యవంతమైన పిల్లల ఆరోగ్యం కోసం నులిపురుగులను నిర్మూలిద్దాం : జిల్లా అదనపు కలెక్టర్

జగిత్యాల జూన్ 14 (సూర్య వాస్తవం) : ఆరోగ్యవంతమైన పిల్లల కోసం నులిపురుగులను నిర్మూలిద్దామని, జిల్లాలో ఈ నెల 20న జరుగనున్న జాతీయ నులిపురుగుల దినోత్సవం సందర్భంగా జిల్లాలోని పిల్లలందరికీ నులిపురుగు నివారణ కొరకు ఆల్బండజోల్ మాత్రలు పంపిణీ చేయడం జరుగుతుందని జిల్లా అదనపు కలెక్టర్ పి. రాంబాబు అన్నారు. జాతీయ నులిపురుగు నివారణ దినోత్సవ కార్యక్రమానికి పురస్కరించుకొని శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఐడీవోసీ సమావేశ మందిరం జిల్లా అదనపు కలెక్టర్ పి. రాంబాబు అధ్యక్షతన వివిద అనుబంద శాఖల, జిల్లా స్థాయి ఉన్నత అధికారులకు సమావేశం నిర్వహించారు..ఇంచార్జ్ జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డా. సమియుద్దీన్ సమన్వయ కర్తగా కార్యక్రమ వివరాలను వివరించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ అన్ని శాఖలు సమన్వసయంతో పనిచేసి నులిపురుగు నివారణ కార్యక్రమాన్ని దిగ్విజయం పూర్తి చేయాలని సూచించారు. 01-19 సంవత్సర వయస్సు గల అందరు పిల్లలకు అల్బెండజోల్ మాత్రలు వేయించాలని, ఈ ఈ కార్యక్రమం గురించి విస్తృత ప్రచారం చేయాలని, పాఠశాలల్లో, కళాశాలల్లో, సామాన్య శాస్త్ర ఉపాధ్యాయులు ఎలికపాములు సంక్రమణ వల్ల కలిగే దుష్ప్రభావాల గురించి ప్రార్ధన సమావేశాల్లో, తరగతి గదిలో విద్యార్థులకు వివరించి, అవగాహన కల్పించాలన్నారు. ఈనెల 20 న ఆల్బండజోల్ జోన్ మాత్రలు వేసుకునే విధంగా చూడాలని, ఎవరైనా తప్పిపోయిన పిల్లలను 27 తేదిన నిర్వహించే "మ్యాప్- అప్" రోజున మాత్రలు వేయించాలని తెలిపారు. అలాగే జిల్లా విద్యాధికారి,ఇంటర్మీడియట్ విద్యాధికారి, ఎస్సీ, ఎస్టీ, బి.సి. మైనారిటి రెసిడెన్సియల్ పాఠశాలల సంక్షేమ అధికారులు, అందరు విద్యార్థులకు మాత్రలు వేసుకునే విధంగా అవగాహన కల్పించాలని ఆదేశించారు. జిల్లాపరిషత్ సి.ఈ.వో,డి.పి.వో, డీఆర్డీవో లు, మండల అభివృద్ధి అధికారులు, పంచాయితి సెక్రేటరీలు, అంగన్ వాడి కార్యకర్తలకు, మెప్మా సిబ్బంది కార్యక్రమంలో చురుకుగా పాల్గొంటూ స్టానిక సిబ్బందికి సహకరించాలన్నారు.. అన్ని గ్రామాల్లో, మున్సిపాలిటిలలో టాం-టాం, టి.వి. వార్త పత్రికల్లో నులి పురుగు నివారణ కార్యక్రమం గురించి విస్తృత ప్రచారం కల్పించేలా చూడాలని కోరారు.అలాగే ఐ.ఎం.ఏ ఇతర స్వచ్ఛంద సంస్థలు జాతీయ నులిపురుగు నివారణ దినోత్సవం కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.. జిల్లాలోని 1 నుండి 19 సంవత్సర వయస్సు గల 2,52,158 పిల్లలు ఉన్నట్లు అంచనా, వేయడం జరిగిందని, వీరందరికి అంగన్ వాడి కేంద్రాలలో మరియు పాఠశాలల్లో ఆల్బండజోల్ మాత్రలు వేయబడునని, పాఠశాలలోని విద్యార్థులకు ( 6-19సం.) వయస్సు గలవారికి ఉపాధ్యాయులు ఈ మాత్రలు పోయినట్లు,. అంగన్ వాడిలో నమోదు అయిన పిల్లలకు,ఏ పాఠశాలలో నమోదు కాని పిల్లలకు అంగన్ వాడి కేంద్రాల్లో ఈ మాత్రలు వేయబడునని తెలిపారు.

## ముఖ్యమంత్రి ఆలోచనలను ఆచరణలో పెడదాం

విజయవాడ జూన్ 14 (సూర్య వాస్తవం) :రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధిపరచి దేశంలోనే అగ్రగామి రాష్ట్రంగా నిలపాలన్న గౌరవ ముఖ్యమంత్రి ఆలోచనలను ఆచరణలో పెట్టడంతో పాటు ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ ఫలాలను ప్రతి ఒక్కరికీ చేరువ చేయడంలో సమాచార, పౌర సంబంధాల శాఖ సఫలీకృతమయ్యేలా అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని రాష్ట్ర సమాచార, పౌర సంబంధాలుబీ గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు. రాష్ట్ర సమాచార, పౌర సంబంధాలుబీ గృహ నిర్మాణ శాఖ మంత్రిగా నియమితులైన కొలుసు పార్థసారథిని శుక్రవారం పెనమలూరు మండలం, తాడిగడప కామినేని ఆసుపత్రి రోడ్డులోని మంత్రి క్యాంపు కార్యాలయంలో సమాచార, పౌర సంబంధాల శాఖ అధికారులు, సిబ్బంది మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు అందజేశారు. అనంతరం సమాచార, పౌర సంబంధాల శాఖ ప్రస్తుత పరిస్థితులు, ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలకు సంబంధించి ప్రచార విధివిధానాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధి వంటి సమాచార, పౌర సంబంధాల శాఖ పనితీరు ఎంతో కీలకమైందన్నారు. రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరిచి పేద, బడుగు, బలహీన వర్గాల ఆర్థికాభివృద్ధికి అమలుచేసే సంక్షేమ పథకాలను ప్రజలకు చేరువచేయడంలో వినూత్న విధానాలను అవలంబించాల్సిన అవసరముందన్నారు. ప్రస్తుతం అమలుచేస్తున్న విధానాలతో పాటు అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకొని భిన్న ప్రసార మాధ్యమాల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించడంలో సఫలమైనప్పుడు, వాటిని ప్రజలు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకున్నప్పుడు ముఖ్యమంత్రి ఆలోచనలను ఆచరణలో పెట్టినవారమవుతామని అన్నారు. ఈ దిశగా ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులతో సమన్వయపరచుకొని ముందుకు వెళ్లాలని మంత్రి కొలుసు పార్థసారథి సమాచార శాఖ అధికారులకు సూచించారు. మంత్రిని కలిసిన వారిలో సమాచార, పౌర సంబంధాల శాఖ అదనపు సంచాలకులు ఎల్.స్వర్ణలత, సంయుక్త సంచాలకులు పి.కిరణ్ కుమార్, టి.కస్తూరిబాయి, చీఫ్ ఇంజనీర్ ఒ.మధుసూధన్రావు, ఆర్ఐఈ సీవీ కృష్ణారెడ్డి, డిప్యూటీ డైరెక్టర్లు బి.పూర్ణచంద్రరావు, ఏడీలు జీవీ ప్రసాద్, ఎం.భాస్కర్ నారాయణ, డీఐపీఆర్వో యు.సురేంద్రనాథ్, డీపీఆర్వో ఎస్వీ మోహనరావు, డివిజనల్ పీఆర్వో కె.రవి, ప్రచార సహాయకులు వీవీ ప్రసాద్, వివిధ విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## పాలనపై దృష్టి సారించిన చంద్రబాబు

మొదటి పేజీ తరువాయి

పేర్లను మాచనన్నట్లు తెలుస్తోంది. పింఛన్ పథకానికి ఎన్టీఆర్ భరోసాగా పేరు మార్పు చేస్తూ శుక్రవారం ఆదేశాలు జారీ అయ్యాయి. వీటితోపాటు మిగిలిన పథకాలకు పేర్లు మార్చే అవకాశం ఉంది. గత ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలకు నాటి సీఎం జగన్, దివంగత వైయస్ రాజశేఖర్ రెడ్డి పేర్లు ఎక్కువగా ఉన్నాయి. వీటి పేర్లను మార్చి ఎన్టీఆర్ తోపాటు ఇతర ముఖ్యమైన నాయకుల పేర్లు పెట్టే అవకాశం ఉంది. పింఛన్ పథకానికి వైఎస్సార్ పేరును తొలగిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. అదే సమయంలో పెన్షన్ మొత్తాన్ని పెంచుతూ ఆదేశాలు కూడా జారీ అయ్యాయి. ఇప్పటికే పెన్షన్ పెంచుతూ సీఎం చంద్రబాబు నాయుడు సంతకాన్ని కూడా చేశారు. ఈ నేపథ్యంలోనే అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుతం రూ.3 వేలు ఉన్న పెన్షన్ రూ.4 వేలకు పెంచుతున్నారు. వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, నేతన్నలు, మత్స్యకారులు, కల్లు గీత కార్మికులు, దప్పు కళాకారులు, బాధితులు, హిజ్రాలకు ఇప్పటివరకు 3000 పెన్షన్ ఇస్తుండగా ఇకపై నాలుగు వేలు చెల్లించనున్నారు. దివ్యాంగులకు ప్రస్తుతం మూడు వేలు ఇస్తుండగా, ఇకపై ఆరు వేలు ఇవ్వనున్నారు. కుష్టు వ్యాధితో వైకల్యం సంభవించినవారికి ఆరువేలు చెల్లించనున్నారు. కిడ్నీ, కాలేయం, గుండె మార్పిడి చేసుకున్న వారికి, డయాలసిస్ స్టేజీకి ముందున్న కిడ్నీ వ్యాధిగ్రస్థులకు పదివేలు చెల్లించనున్నారు. మంచానికి పరిమితమైన వారికి రూ.15 వేలు వచ్చే నెల నుంచి అందించనున్నారు. ఎన్టీఆర్ హెల్త్ వర్సిటీగా మరోమారు పేరును మార్చనున్నారు.

## అనుకున్నట్టుగానే పవన్ కళ్యాణ్ డిప్యూటీ సిఎం

నరేంద్ర మోడీ సమక్షంలో నూతనంగా ఎన్నుకోబడిన కూటమి ఎమ్మెల్యేలు మంత్రులుగా ప్రమాణం స్వీకారం చేసిన విషయం తెలిసిందే. ఏయే శాఖకు ఎవరెవరు మంత్రి అనే విషయాన్ని శుక్రవారం వరకు ప్రకటించలేదు. ప్రమాణ స్వీకారం అనంతరం చంద్రబాబు తిరుపతిలో తన మొక్కులు తీర్చుకుని, అధికారికంగా బాధ్యతలు చేపట్టారు. బాధ్యతలు చేపట్టిన మరుసటి రోజు అంటే శుక్రవారం.. కేబినెట్ మినిస్టర్స్ జాబితాను విడుదల చేశారు. ఈ జాబితాలో పవర్ స్టార్, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ కు డిప్యూటీ సీఎంతో పాటు పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, అటవీ, పర్యావరణం, సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖలను కేటాయించారు. వాస్తవానికి పవన్ కళ్యాణ్ డిప్యూటీ సీఎం అనే విషయాన్ని చంద్రబాబు ప్రకటించక ముందే కేంద్ర మంత్రి అమిత్ షా, మెగాస్టార్ చిరంజీవి సోషల్ మీడియా ఎక్స్ ద్వారా ప్రకటించారు. డిప్యూటీ సీఎంతో పాటు హోమ్ మినిస్టర్ కూడా పవన్ కళ్యాణెలి అనేలా సోషల్ మీడియాలో భారీ స్థాయిలో ప్రచారం జరిగినా.. ఫైనల్గా పవన్ కళ్యాణ్కు పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, అటవీ, పర్యావరణం, సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖల మంత్రిగా నియమిస్తూ అధికారికంగా విడుదల చేసిన జాబితాలో ప్రకటించారు. పవన్ కళ్యాణ్కు కూడా ఈ శాఖలపై ఆసక్తి ఉన్నట్లుగా కూడా వార్తలు వైరల్ అయ్యాయి. ఈ ప్రకటనతో ఫ్యాన్స్, జనసేన కార్యకర్తలు, అభిమానులు సోషల్ మీడియా వేదికగా ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

### ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో

## కటుకం గణేష్ కు అవార్డు ప్రదానోత్సవం



జగిత్యాల, జూన్ 14 (సూర్య వాస్తవం) : ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా జగిత్యాల జిల్లా కేంద్రంలోని విరుపాక్షి గార్డెన్లో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరంతోపాటు ఎనలేని సేవలు చేసిన రక్తదాతలకు అవార్డు సర్టిఫికెట్ ప్రదానోత్సవం చేశారు. ఈ సందర్భంగా కోరుట్ల పట్టణానికి చెందిన సామాజికవేత్త, రక్తదాన సంధానకర్త, చేయూత స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు కటుకం గణేష్ ను ఘనంగా అభినందిస్తూ అవార్డు సర్టిఫికేట్ అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వారు మాట్లాడుతూ జగిత్యాల జిల్లాలో రక్తదాతలతోపాటు యువత స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేస్తూ ప్రజలకు అత్యవసర సమయాల్లో ప్రాణదాతలుగా నిలుస్తున్నారని, దానితోపాటు ఈ యొక్క దాతలు మరికొంతమంది యువతని రక్తదానంపై అవగాహన కల్పిస్తూ రక్తదానం చేసేలా ఎంతగానో కృషి చేస్తున్నారని, వారి సేవలు వెలకట్టలేమని వారు అభినందించారు. అలాగే రక్తదానం మహాదానం అంటూ అమ్మ జన్మనిస్తే రక్తదాత పునర్జన్మని ఇస్తాడు అని కొనియాడారు. ఈ కార్యక్రమం ద్వారా అవార్డు సర్టిఫికెట్లు పొందిన రక్తదాతలు జగిత్యాల జిల్లాలో ఇంత మంచి కార్యక్రమాన్ని నిర్వహించి రక్తదాతాలను ప్రోత్సహిస్తూ వారిని గుర్తించి ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వారు మాకు తగిన గౌరవం ఇచ్చినందుకు జగిత్యాల జిల్లా రక్తదాతలు అందరి తరపున ప్రత్యేక హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జీ జిల్లా వైద్యా, ఆరోగ్య అధికారి డాక్టర్ సమిమోద్దీన్, అదనపు జిల్లా వైద్యాధికారి డాక్టర్. శ్రీనివాస్,ఆరోజు రాజకుమార్, కతురోజ్ , మంచాల కృష్ణ, కొమురవెల్లి వేణుగోపాల్, వెంకటేశ్వరరావు, టీవీ సూర్యం, ఏవిఎల్ఎన్ చారి, డాక్టర్ ప్రవీణ్, రామకృష్ణ, నరేష్, డాక్టర్ త్రిశ్నా తదితరులు పాల్గొన్నారు.

# పరదాల పాలనకు స్వస్తి.. రాష్ట్రంలో మార్పు మొదలైంది

- ఎన్నికల హామీల అమలుపై చంద్రబాబు 'తొలి సంతకాల'తో సంబరం
- సీఎం చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం చేసిన ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య, కూటమి శ్రేణులు




నందిగామ,సూర్య వాస్తవం: బటన్ నొక్కుడుకు మాత్రమే బయటికి వచ్చి... వచ్చిన ప్రతిసారీ పరదాలు కట్టి, బారికేడ్లు పెట్టి, చెట్లు కొట్టే పాలనకు తెర పడిందని నందిగామ నియోజకవర్గ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య స్పష్టం చేసారు. నందిగామ కాకానీ నగర్ కార్యాలయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చిత్రపటానికి ఎమ్మెల్యే సౌమ్య, కూటమి శ్రేణులు, డీఎస్సీ ఆశావహులు పాలాభిషేకం నిర్వహించారు. మెగా డీఎస్సీపై మొదటి సంతకం చేసిన సందర్భంగా నిరుద్యోగులు క్షీరాభిషేకం చేశారు. నిరుద్యోగులు ఐదేళ్ల పాటు తమ విలువైన సమయాన్ని కొల్పోయారని ఎమ్మెల్యే సౌమ్య ఆవేదన వ్యక్తం చేశారు. వారి కష్టాన్ని చూసి ఎన్నికల సందర్భంగా ఇచ్చిన మెగా డీఎస్సీ హామీ నెరవేర్చుకున్నామని సౌమ్య తెలిపారు. ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన ఐదు కీలక హామీల అమలుపై నిర్ణయం తీసుకున్నారన్నారు. 16,347 ఉపాధ్యాయ ఖాళీలు భర్తీ చేసేలా 'మెగా డీఎస్సీ'ని ప్రకటిస్తూ... ఆ ఫైలుపైనే చంద్రబాబు తొలి సంతకం చేశారు. రాష్ట్రం విడిపోయిన తర్వాత ఒకేసారి ఇంత భారీ సంఖ్యలో ఉపాధ్యాయ పోస్టుల భర్తీ చేపట్టడం ఇదే తొలిసారి అన్నారు. ఇక... జగన్ సర్కారు రైతుల్లో తీవ్ర ఆందోళన రేకెత్తించేలా చేసిన 'ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్' రద్దుపై చంద్రబాబు రెండో సంతకం చేశారని తెలిపారు. రైతుల భూములను వివాదాస్పదం చేసి, కబ్జాదారులకు కోరలు తొడిగేలా రూపొందించిన ఈ చట్టాన్ని సమాధి చేసే ప్రక్రియకు శ్రీకారం చుట్టారన్నారు. జూలైలో ఈ 3నెలల బకాయి 3వేలు, పెరిగిన పింఛను రూ.4వేలు కలిపి మొత్తం 7వేలు అందుతాయన్నారు. అలాగే దివ్యాంగుల పింఛను రూ.4వేల నుంచి 6 వేలకు పెంచుతున్నామన్నారు. వారికి బకాయిలతో కలిపి జూలైలో రూ.12 వేలు అందుతుంది" అని వివరించారు. జగన్ రాగానే మూసేసిన 'అన్న క్యాంటీన్ల'ను పునరుద్ధరిస్తూ చంద్రబాబు నాలుగో సంతకం చేశారు. ఇక.. రాష్ట్రంలోని యువత, ప్రైవేటు ఉద్యోగుల్లో ఎటువంటి ఉద్యోగ నైపుణ్యాలు ఉన్నాయో తెలుసుకొని... వారికి మరింత నైపుణ్య శిక్షణ ఇవ్వడానికి ఉద్దేశించిన నైపుణ్య గణన (స్కిల్ సెన్సెస్) నిర్వహణపై చంద్రబాబు ఐదో సంతకం చేశారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక పార్టీ నేతలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# చిత్తశుద్ధిలో చంద్రబాబుకు ఎవరు సాటి లేరు : ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య



జగ్గయ్యపేట , సూర్య వాస్తవం: చెప్పింది చేసే చిత్తశుద్ధి, పేదల కష్టాలను పట్టించుకోవడంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కు ఎవరు సాటి లేరు, రారని, జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన ఐదు కీలక హామీల అమలపై నిర్ణయం తీసుకున్నారు. నేడు కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి మెగా డిఎస్సీపై మొదటి సంతకం చేయడం జరిగింది. అదేవిధంగా గత ప్రభుత్వ హయాంలో ప్రవేశపెట్టిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు పై సంతకం చేయటం జరిగింది. ప్రతి పేదవాడికి కడుపునిండా అన్నం పెట్టడానికి అన్న క్యాంటీన్లో పునః ప్రారంభించడం జరుగుతుంది. వృద్ధులు వికలాంగులకు వితంతువులకు పెన్షన్ లు పెంచుతూ సంతకం చేయడం జరిగింది. ఈ సందర్భంగా శుక్రవారం సాయంత్రం జగ్గయ్యపేట పట్టణంలోని శ్రీరాం తాతయ్య స్వగృహం నందు స్థానిక తెలుగుదేశం, జనసేన, బిజెపి పార్టీల నాయకులు, మహిళలతో కలిసి నారా చంద్రబాబు నాయుడు కు ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు అన్నమాట ప్రకారం ముఖ్యమంత్రిగా బాధ్యతలు తీసుకున్న వెంటనే మెగా డీఎస్సీ, ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు సంతకం చేయడమే అందుకు నిదర్శనమన్నారు. వాటితో పాటు పింఛన్ల పెంపు, అన్న క్యాంటీన్ల పునరుద్ధరణ, నైపుణ్య గణన దస్త్రాలపై సంతకాలతో అయిదేళ్ల తన పాలన పేదల సంక్షేమం, యువతరం సాధికారితకు ఎలాంటి ప్రాధాన్యం ఇవ్వనున్నారో స్పష్టమైన సంకేతాలిచ్చారన్నారు. ఈ మేరకు గురువారం విడుదల చేసిన ఒక పత్రికా ప్రకటనలో ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్ణయాలను మనస్ఫూర్తిగా స్వాగతిస్తున్నామని, ఇదేస్ఫూర్తితో కూటమి ప్రభుత్వం నుంచి ప్రజలకు మంచి చేసే మరెన్నో నిర్ణయాలు రానున్నాయని అన్నారు. డీఎస్సీ ఆశావహుల కష్టాలు, కన్నీళ్లను దగ్గరగా చూసిన వ్యక్తిగా చంద్రబాబు 16వేలకి పైగా పోస్టులతో మెగా డీఎస్సీని విడుదల చేయడంతో నిరుద్యోగుల్లో ఒక పండగల వాతావరణం నెలకొందన్నారు. అలానే ల్యాండ్ టైటిలింగ్ చట్టం రద్దుతోప్రజల్లో తమ భూములు, ఆస్తులు భద్రం అనే భావన కలిగించారన్నారు. అన్నింటికీ మించిన పింఛన్ల పెంపుతో అవ్వాతాతలు, విక లాంగులకు పెద్ద కొడుకుడుగా కొండంత అండగా నిలిచారరని, స్కిల్ నైపుణ్యం ద్వారా శిక్షణ పూర్తిచేసిన నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించడం, అన్నక్యాంటీన్ల పునరుద్ధరణ ద్వారా పేదల ఆకలి తీర్చే మంచి కార్యక్రమాన్ని తిరిగి ప్రారంభించి మనసున్న పాలకుడిగా చంద్రబాబు అందరి మన్ననలు పొందుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం, జనసేన, బిజెపి పార్టీల నాయకులు, మహిళలు పాల్గొన్నారు.




# ఆంధ్ర రాష్ట్రంలో మొదలైన ప్రజా రంజక సంక్షేమ పాలన: ఫరూక్ షిబ్లీ



విజయవాడ సూర్య వాస్తవం: "నారా చంద్రబాబు నాయుడు అనే నేను" అని ప్రమాణస్వీకారంతో ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమం త్రిగా బాధ్యతలు చేపట్టిన వెంటనే ఇచ్చిన మాటకు అనుగుణంగా తన తొలి సంతకం మెగా డీఎస్సీ పై చేస్తూ 16347 భర్తీ చేసేందుకు సిద్ధమ య్యారు. మాట తప్పను మడమతిప్పను అని ప్రగల్భాలు పలికే నాయకులను చూసాము. కానీ ఇచ్చిన మాటకు కట్టుబడి తూచా తప్పక పాటించే నాయకుడు చంద్ర బాబు అని మరొక్కసారి నిరూపించుకున్నారు. ఇంతకు మునుపు మూడు సార్లు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు గానీ ఇప్పుడు నాలుగవసారి ముఖ్యమంత్రిగా అధికారం చేపట్టిన వెంటనే మెగా డీఎస్సీ పై సంతకం చేయడంతో 2,32,179 మందికి డీఎస్సీ ద్వారా ఉద్యోగ అవకాశాలు కల్పించిన ఘనత చంద్రబాబుకు మాత్రమే దక్కుతుంది. మన ఆస్తి పత్రాల పైన అధికారాన్ని కోల్పోయిన ముఖ్యమంత్రి జగన్ రెడ్డి తన బొమ్మను వేసుకుంటూ ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ తీసుకురావడంతో ప్రజలను భయభ్రాంతులకు గురిచేసిన సంగతి మనకు తెలిసినదే. తాము అధికారంలోకి వస్తే ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ను రద్దు చేస్తామని ప్రకటించిన చంద్రబాబు అధికారం చేపట్టిన వెంటనే ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటూ తన రెండవ సంతకాన్ని ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు పై చేసారు. తన మూడవ సంతకాన్ని 4 వేల రూపాయల పెన్షన్ పై చేసిన విధానం సువర్ణ అక్షరాలతో లిఖించ దగినది. అన్ని దానాలలో అన్నదానం గొప్పదని ప్రతి మతం చెబుతుంది. నామ మాత్రపు ఐదు రూపాయలకే ఈ అన్నదాన కార్యక్రమాన్ని అన్న క్యాంటీన్ల ద్వారా గతంలో అధికారంలో ఉన్నప్పుడే పేద వాడి కోసం నిర్వహించగా ఆ తదనంతరం 2019లో అధికారంలోకి వచ్చిన జగన్ రెడ్డి ప్రభుత్వం ఉద్దేశ్య పూర్వకంగా దీనిని అర్ధంతరంగా నిలిపివేయడం జరిగింది. ప్రతి పేదవాడికి కడుపునిండా అన్నం 5 రూపాయలకే అందించాలనే సద్దేశంతో తిరిగి మరల అన్న క్యాంటీన్ల పునః ప్రారంభం పై నాలుగో సంతకాన్ని చేసారు. ఈ అంశాలన్నీ ఒక ఎత్తైతే.. జగనన్న విద్యా దీవెన పేరుతో ప్రారంభించిన పథకంలో భాగంగా 848 కోట రూపా యల ఖర్చుచేస్తూ ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు అందించే పుస్తకాలపై, బ్యాగులపై, బెల్టులపై జగన్ రెడ్డి బొమ్మను వేసిన సంగతి మనకు తెలిసినదే. అయితే మరో రెండు మూడు రోజుల్లో పాఠశాలలు తిరిగి ప్రారంభం కాబో తున్న సందర్భంలో 848 కోట్ల రూపాయల మెటీరియల్ (పుస్తకాలు, బ్యాగులు, బెల్టులు...) పై జగన్ బొమ్మతో ఉన్న సరే.. ఎటువంటి భేషజాలకు పోకుండా ప్రజాధనం వృధా కాకూడదని ఉద్దేశంతో జగన్ బొమ్మ ఉన్నా ఎటువంటి ఇబ్బంది లేదని ప్రజాధనం మాత్రం వృధా కాకూడదని జగన్ బొమ్మ ఉన్న అవే పుస్తకాలను, బ్యాగులను, తదితర మెటీరియల్ ను అందించాలని చెప్పడం చంద్రబాబు మనస్తత్వానికి అద్దం పడుతుంది. గతంలో అధికారంలోకి వచ్చిన జగన్ ప్రభుత్వం కక్షపూరితంగా ప్రజాధనంతో కట్టిన ప్రజావేదికను కూల్చితే.. తిరిగి అధికారం చేపట్టిన చంద్రబాబు పాత్రలు ప్రజాధనం వృధా కాకూడదని జగన్ బొమ్మ ఉన్న మెటీరియల్ ను నష్టపరచకుండా విద్యార్థులకు అందించడం ఒక గొప్ప నాయకుడి లక్షణం మరియు ప్రజాస్వామ్యం పట్ల ఆయనకున్న గౌరవం, ఆయన చిత్తశుద్ధికి నిదర్శనం. ఇలా మొదలుపెట్టిన పరిపాలనా తీరు రాష్ట్రానికి సుభ సూచకం, ఇది రాష్ట్రానికి మంచి శకునాలు. ఇంతటి మంచి మనసు గల నాయకుడు చంద్రబాబుకు 5 కోట్ల మంది ఆంధ్రులు తమ ప్రార్ధనలను తమ దీవెనలను అందించవలసిందిగా కోరుకుంటున్నాను అని మైనారిటీ హక్కుల పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు మొహమ్మద్ ఫారూఖ్ షిబ్లి పేర్కొన్నారు.

## విద్యార్థులు, యువతకు అవకాశాలు అవసరమైన మేరకు స్కిల్ శిక్షణ

మొదటి పేజీ తరువాయి

అలాంటి ఆసరా లభించదు. ప్రభుత్వంగా మేము ఆ బాధ్యత తీసుకుంటాం.అవకాశాలు బాగుండే రంగంలో నైపుణ్యశిక్షణ ఇప్పిస్తాం. విదేశాల్లో నర్సు ఉద్యోగాలకు డిమాండు ఉంది. అలాంటి రంగాల్లో ప్రోత్సహిస్తాం అని సిఎం అన్నారు. యువత స్టార్టప్‌లు పెట్టుకోవడానికి ప్రభుత్వం సాయం చేయాలన్నారు. యువతకు సరైన శిక్షణ, చేయూత లభించకపోవడం వల్లే స్టార్టప్‌లు విఫలమయ్యాయి. ఈ సమస్యల్ని అధిగమించేలా ప్రణాళిక రూపొందించి సాయం అందిస్తాం. నాణ్యమైన విద్య లభించేలా రాష్ట్రమంతటా ఇంజినీరింగ్ కళాశాలలు పెంచాం. దాన్ని అందిపుచ్చుకుని మనవాళ్లు ప్రపంచమంతటా విస్తరించారు. తెదేపా ప్రభుత్వం వల్ల వారికి మంచి జరిగిందని భావించిసొంత డబ్బులు పెట్టుకుని ఏపీకి వచ్చి ఓట్లు వేశారు. దాన్ని నేను ఎప్పటికీ మరిచిపోనని చంద్రబాబు అన్నారు.

Truth of News
సూర్య వాస్తవం
http://www.suryavastavam.com

# అమరావతి
## గుంటూరు, ఉమ్మడి కృష్ణా

# మంద కృష్ణా ఆధ్వర్యంలో పోరాటమే వికలాంగుల పెన్షన్ 6000



అమరావతీ, సూర్య వాస్తవం: మాదిగ దండోరా మందకృష్ణ మాదిగ పోరాట ఫలితమే- వికలాంగుల పెన్షన్ 6000అయింది. వికలాంగుల పక్షాన బలంగా పోరాడింది. ఒక్క మాటలో చెప్పాలంటే "కాళ్లు లేని వాళ్ళ కవాతు అయ్యింది. ఎన్నికల ముందు చంద్రబాబుతో వికలాంగుల సంఘం ప్రతినిధులతో కలిసి భేటీ అయ్యారు మంద కృష్ణ మాదిగ. ఆ భేటీ లో 6000 కు పెన్షన్ పెంచాలన్న డిమాండ్ ను కష్టమైనా పూర్తి చేస్తా అన్నారు చంద్రబాబు.. ఆ ప్రకారమే వికలాంగుల పెన్షన్ 6000 చేస్తూ నిన్న సంతకం చేశారు. ఈ సందర్భంగా కృష్ణ మాదిగ తరపున ఎమ్మార్పీఎస్ అనంతపురం జిల్లా కమిటీ, వికలాంగుల సంఘం వారికి శుభాభినందనలు తెలియచేసారు. పింఛన్లు పంపు కార్యక్రమాన్ని జీవో విడుదల చేసి వికలాంగుల సమాజానికి ఎంతో మేలు చేసిన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కి ప్రత్యేక హృదయపూర్వ ధన్యవాదములు అంటూ ఎమ్మార్పీఎస్ నాయకులు తెలియజేసారు.

# ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ రద్దు పై న్యాయవాదుల హర్షం



జగ్గయ్యపేట, సూర్య వాస్తవం : రాష్ట్ర వ్యాప్తంగా న్యాయవాదులు ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దుకై చేసిన సుధీర్ఘ న్యాయ పోరాటమును పరిగణలోకి తీసుకొని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బాధ్యతలు స్వీకరించిన తొలి రోజే ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేసిన సందర్భంగా వారికి కృతజ్ఞతలు, అభినందనలు తెలియజేస్తు జగ్గయ్యపేట బార్ అసోసియేషన్ హాల్ నందు ఏర్పాటు చేసిన కేక్ కటింగ్ కార్యక్రమమునకు బార్ అసోసియేషన్ అధ్యక్షులు అన్నెపాగ సుందర్ రావు ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా కంటక చట్టంను రద్దు చేసినందుకు ముఖ్యమంత్రి కి ప్రత్యేక ధన్యవాదములు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ కార్యదర్శి దామల సంతోష్, మెట్టెల ఆంజనేయులు, బి. వెంకట్రామయ్య, అన్నెపాగ కాంతారావు, వై. ధనుంజయ, రాయపూడి శ్రీనివాసరావు, మార్కాపూడి నాగేశ్వరావు, ఎమ్. కృష్ణయ్య, గోనెల వెంకటేశ్వర్లు, బిక్షమయ్య తదితరుల న్యాయవాదులు పాల్గొన్నారు.

# సమన్వయంతో పనిచేసి లక్ష్యాలను పూర్తి చేయాలి : ఎమ్మెల్యే తంగిరాల



నందిగామ పట్టణం, సూర్య వాస్తవం: నియోజక వర్గంలో గత 5ఏళ్ళ నుండి ప్రజలు అనేక సమస్యలను ఎదుర్కుంటు న్నారని, వీటిని అత్యవసరంగా గుర్తించి పరిష్కరించే దిశగా అధికారులు దృష్టి సారించాలని నందిగామ నియోజకవర్గ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య సూచించారు. శుక్రవారం తనను మర్యాదపూర్వకంగా కలిసేందుకు వచ్చిన అధికారాలతో మాధవి ప్రత్యేకంగా సమావేశమయ్యారు. నియోజకవర్గంలో ఎన్నికల ప్రచారంలో తన దృష్టికి వచ్చిన పలు ప్రజాసమస్యల గురించి అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. వాటిని అత్యవసరంగా పరిష్కారించాలని సూచించారు. కొన్ని గ్రామాల్లో కలుషితనీరు సరఫరా అవుతుందని, సమస్యను పరిష్కరించాలని ప్రజలు తన దృష్టికి తీసుకొచ్చారని, గతంలో మున్సిపల్ మంచినీటి పైపులైన్లలో కలుషిత డ్రైనేజి నీరు కలవడంతో అనేక మంది ప్రజలు తీవ్ర అనారోగ్యాలకు గురయ్యారని, సౌమ్య గుర్తు చేశారు. ఇప్పుడు అలాంటి నిర్లక్ష్యాలు జరగటానికి వీలులేదని, వెంటనే దీనిని పరిష్కరించాలని అధికారులకు సూచించారు. అనంతరం పలువురు అధికారులు, రాజకీయ నాయకులు తంగిరాల సౌమ్య ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు.



# అడ్డదారులలో ఎడిఫై స్కూలుకు అనుమతులు

## • విద్యాశాఖ డైరెక్టర్ పార్వతికి ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో వినతి పత్రం

అనంతపురం క్రైం ( సూర్య వాస్తవం) : అనంతపురం నగరంలో అనుమతులు లేకుండా నడుపుతున్న విద్యాసంస్థలపై కాసులకు కక్కుర్తి పడి అపార్ట్మెంట్లలో మరియు బిల్డింగ్ నిర్మాణంలో ఉన్నప్పటికీ విద్యాసంస్థలకు అనుమతులు మంజూరు చేసిన జిల్లా డిప్యూటీ డిఇఓ శ్రీనివాసరావు నీ ఎంఈఓ వెంకటస్వామి ని విధుల నుంచి తొలగించాలని శుక్రవారం విజయవాడలోని పాఠశాల విద్యాశాఖ కమిషనర్ కార్యాలయంలో విద్యాశాఖ డైరెక్టర్ పార్వతి కి ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శివారెడ్డి రాష్ట్ర ఉపాధ్యక్షులు కుల్లాయి స్వామి మాట్లాడుతూ అనంతపురం నగరంలో నిర్మాణంలో ఉన్న నిబంధనలకు విరుద్ధంగా ఉన్న సీబీఎస్సీ కేం బ్రిడ్జ్ కోర్స్ తో నడుపుతున్న ఎడిఫై వరల్డ్ స్కూల్ కు అనుమతులు మంజూరు జారీ చేసిన విద్యాశాఖ అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. నగరంలో అపార్ట్మెంట్లలో మరియు నిర్మాణంలో ఉన్న బిల్డింగులలో విద్యాసంస్థలకు కాసులకు కక్కుర్తి పడి అనుమతులు మంజూరు జారీ చేసిన డిప్యూటీ డిఈఓ శ్రీనివాసరావు ని ఎంఈఓ వెంకటస్వామిని విధుల నుండి తొలగించాలని పేర్కొన్నారు.. అనంతపురం నగరంలోనే దాదాపు పది సంవత్సరాల నుంచి ఎంఈఓగా వెంకటస్వామి ఎలా కొనసాగుతారని ప్రశ్నించారు. తక్షణమే ఎంఈఓ వెంకటస్వామిని విధుల నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా బిల్డింగ్ నిర్మాణంలో జరుగుతున్నప్పటికీ భాష్యం స్కూల్ కి జిల్లా విద్యాశాఖ అధికారులు ఏ ప్రభుత్వ నియమ నిబంధనలు పాటించకుండా అనుమతులు మంజూరు జారీ చేశారని పేర్కొన్నారు. తక్షణమే భాష్యం స్కూల్ అనుమతులను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా గత నెల రోజులుగా అనంతపురం జిల్లా వ్యాప్తంగా కార్పొరేట్ ప్రైవేట్ విద్యా సంస్థల ఫీజుల




దోపిడీని అరికట్టాలని అదేవిధంగా ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా పాఠశాల పేరుతో ముద్రించిన పుస్తకాలు అమ్ముతున్న విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. జిల్లాలో ఇప్పటికైనా అనుమతులు లేకుండా నడుపుతున్న విద్యాసంస్థల పైన ఒక అనుమతి తీసుకొని మూడు నాలుగు బ్రాంచ్లు నడుపుతున్న విద్యాసంస్థల పైన పాఠ్యపుస్తకాల అమ్ముతున్న విద్యాసంస్థలపైన చర్యలు తీసుకోకపోతే ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని ఈ సందర్భంగా హెచ్చరించారు..ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఆఫీస్ బేరర్స్ నాసర్ జి, మస్తాన్,వలరాజు,బండి చలపతి, షాబీర్ భాష తదితరులు పాల్గొన్నారు.

# అధికారం అనుభవించి అభివృద్ధి మరిచారు

## కార్యకర్తలకు అండగా ఉంటాం : కడప ఎమ్మెల్యే ఆర్.మాధవిరెడ్డి, టీడీపీ జిల్లా అధ్యక్షులు ఆర్.శ్రీనివాసరెడ్డి

కడప సూర్య వాస్తవం బ్యూరో : కడప మాజీ శాసనసభ్యులు ఎస్.బి అంజద్ బాషా అధికారం అనుభవించి కడప నగరాభివృద్ధిని మరిచారని, అధికారం ముసుగులో యథేచ్ఛగా అవినీతి, అక్రమాలు, భూకబ్జాలకు పాల్పడ్డారని కడప శాసనసభ్యురాలు ఆర్.మాధవిరెడ్డి, టీడీపీ జిల్లా అధ్యక్షులు ఆర్.శ్రీనివాసరెడ్డి ఆరోపించారు. శుక్రవారం వారి నివాస గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ నగరంలో రూ.2,300 కోట్లతో అభివృద్ధి జరిగిందని అంజద్ బాషా చెప్పడం హాస్యాస్పదంగా ఉందని, దీనిపై బహిరంగ చర్చకు వస్తే నిజాలు తేలు తాయని ఆయన సవాల్ విసిరారు. నగరంలో డ్రైనేజీ, తాగునీటి సమస్య పరిష్కారానికి ఎటువంటి చొరవ చూపలేదని వారు తెలిపారు. తాము ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీల్లో భాగంగా నగరాభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తామని తెలిపారు. శాశ్వతంగా నీటి యెద్దడి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. రవీంద్రనగర్ లోని షామీరియా దర్గా, లాకాలేజీ వద్ద బ్రిడ్జిల నిర్మాణం త్వరలోనే చేపడతామని వారు తెలిపారు. నగర, జిల్లా అభివృద్ధిపై ఎమ్మెల్యేల సహకారంతో ప్రత్యేక కార్యచరణ రూపొందిస్తామన్నారు. వైసీపీ నాయకులతో అంటకాగిన అధికారులు జాగ్రత్తగా ఉండాలని, వారి మైకం నుంచి బయట పడాలని హితవు పలికారు. అదే దారిలో పయనిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో మాజీ శాసనసభ్యుని అవినీతికి సహకరించిన అధికారులందరూ మారాలని తెలిపారు. అభివృద్ధి నిరోధకులుగా మారితే క్షమించే పరిస్థితి ఉండదన్నారు. అవినీతికి తావులేని విధంగా, ప్రభుత్వ ప్రాధాన్యాలపై పని చేయాలన్నారు. నాడు జగన్మోహన్ రెడ్డి కులగణన పేరుతో కులాల మధ్య, మతాల మధ్య వైషమ్యాలు సృష్టిస్తే నేడు చంద్రబాబు నైపుణ్య గణనపై నాలుగో సంతకం చేయడం అభినందనీయమన్నారు. ఎన్నికల్లో ఇచ్చి హామీల్లో భాగంగా వరుసగా మెగా డిఎస్సీ, ల్యాండ్ టైటలింగ్ యాక్ట్, పెన్షన్లు రూ.4 వేలకు పెంపు, నైపుణ్యగణన, అన్న క్యాంటీన్ల పునరుద్ధరణ కోసం సంతకాలు చేయడం పట్ల రాష్ట్ర ప్రజలందరూ హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. పార్టీలో ఉంటూ పార్టీకే వెన్నుపోటు పొడిచిన నాయకులపై అధిష్టానం చర్యలు తీసుకుంటుందని



వారు తెలిపారు. గత 9నెలల పాటు తమతో ప్రయాణించి తెలుగుదేశం పార్టీ విజయానికి కారకులైన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలుపుకుంటున్నామని అన్నారు. విజయంలో కీలక పాత్ర పోషించిన కార్యకర్తలకు అండగా ఉంటామన్నారు. గత ప్రభుత్వంలో టిడ్కో ఇళ్ల లబ్దిదారులను ఎంపిక చేసి వారికి గృహాలు మంజూరు చేయకుండా వైసీపీ ప్రభుత్వం ఇబ్బందులకు గురి చేసిందని త్వరలో తాము టిడ్కో ఇళ్లను కూడా అందజేస్తామన్నారు. మాజీ ఎమ్మెల్యే సోదరుడు పోలీసు స్టేషన్లో మాట్లాడిన మాటలు ప్రజలెవ్వరూ మరచిపోరని, తాము కూడా మరచిపోమని తగిన మూల్యం చెల్లించాల్సి వస్తుందని హెచ్చరించారు. టీడీపీలోకి వచ్చేందుకు చాలా మంది కార్పోరేటర్లు తహతహలాడుతున్నారని అటువంటి వారు తమకు అవసరం లేదన్నారు. వైసీపీ లోనే ఉంటూ తమ విజయానికి కొంత పెద్ద నాయకులు కృషి చేశారని వారికి ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. ఈ సమావేశంలో తెలుగు దేశం నాయకులు గోవర్ధన్ రెడ్డి, హరిప్రసాద్, జిలానీబాషా, తదితరులు పాల్గొన్నారు.

# ఇంటికి ఒకరు రక్తదానం చేద్దాం ప్రాణాలను కాపాడుదాం : కాంగ్రెస్ పార్టీ కార్మిక విభాగం

కడప సూర్య వాస్తవం : ప్రపంచ రక్తదాతల దినోత్సవ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కార్మిక విభాగం రాష్ట్ర అధ్యక్షుడు చెప్పలి పుల్లయ్య అధ్యక్షతన జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రక్తదాన శిబిరం శుక్రవారం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో రాష్ట్ర మీడియా చైర్మన్ తులసి రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొనడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ ఇంటికొకరు రక్తదానం చేయడం వల్ల రక్త కొరతతో పోయే ఎన్నో ప్రాణాలను కాపాడవచ్చు అని పేర్కొన్నారు. కాబట్టి ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా రక్తదానం చేయాలని పిలుపునిచ్చారు.అన్ని దానాల్లో కన్నా రక్తదానం గొప్పదని ఆయన అన్నారు. ఇలా స్వచ్ఛందంగా రక్తదానం చేయడంలో పాల్గొన్న పార్టీ కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని కాంగ్రెస్ పార్టీ కార్మిక నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు రక్తదానం చేయడం జరిగింది. యువజన కాంగ్రెస్ ఆర్టిఐ విభాగం జిల్లా అధ్యక్షుడు మామిళ్ళ నరసింహులు, కార్మిక విభాగం కమలాపురం అధ్యక్షుడు అశోక్ రావు, జిల్లా కార్యదర్శి యశ్వంత్, యువ నాయకులు రషీద్ ఖాన్, సునీల్, వినయ్ కుమార్, శీను, మరికొందరు రక్తదానం చేయడం జరిగింది. కార్యక్రమంలో పార్టీ నాయకులు అఫ్జల్ ఖాన్, సలావుద్దీన్, రమణరెడ్డి, కులయప్ప,



శ్యామలాదేవి, సుజాత రెడ్డి, కార్మిక నాయకులు అరుణ్ కుమార్, విక్కీ, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సుశీల్ కుమార్, అమర్, ఉత్తన్న, రాజా, బాబు, పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ఇంటి చుట్టుపక్కల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

## – మలేరియా వ్యతిరేక మసోత్సవం : ప్రభుత్వ వైద్యాధికారిణి డాక్టర్ షేక్ రోషిణి

దువ్వూరు, సూర్య వాస్తవం : అన్ని గ్రామాలలో ప్రతి ఒక్కరు ఇంటి చుట్టుపక్కల, పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మండల ప్రభుత్వ వైద్యాధికారిణి డాక్టర్ షేక్ రోషిణి పేర్కొన్నారు.శనివారం మలేరియా వ్యతిరేక మాసో త్సవం సందర్భంగా మండల పరిధిలోని చిన్నసింగనపల్లె గ్రామంలో స్థానిక వైద్య సిబ్బంది తో కలిసి ర్యాలీ నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా డాక్టర్ షేక్ రోషిణి మాట్లాడుతూ ఈ నెల ఒకటో తారీకు నుంచి 30 తేదీ వరకు మలేరియా వారోత్సవాలు జరుగుతున్నాయన్నారు.ఈ మలేరియా వ్యాధి రాకుండా ఉండాలంటే మనము కచ్చితంగా కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలని వారు సూచించారు.మన ఇంటి పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని అలాగే నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలని,దోమతెరలు వాడి దోమల బారి నుండి కాపాడుకోవాలని వారు తెలిపారు.ప్రపంచ వ్యాప్తంగా ఆరోగ్య సమతుల్య సాధనకై మలేరియా వ్యతిరేక పోరాటాన్ని వేగవంతం చేద్దామని ఆయన పిలుపునిచ్చారు.అసలు మొదట గ్రామాలలో దోమలు



పుట్టకుండా చూసుకోవాలని చెప్పారు.దోమలు పుట్టకూడదు,దోమలుకుట్టకూడదు. అనే నినాదంతో మనం ముందుకు సాగాలన్నారు. ఈకార్యక్రమంలో పిహెచ్ఎన్ శాంతకుమారి, సిహెచ్ఓ హరి చందన, ఏఎన్ఎం తులసి కుమారి, పంచాయతీ సెక్రెటరీ మౌనిక, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

Truth of News సూర్య http://www.suryavastavam.com వాస్తవం

# రాయలసీమ

## కడప, అనంతపురం, చిత్తూరు

# గోవద చేయకండి : పత్తికొండ సిఐ మురళీ

## ముస్లిం సోదరులకు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపిన సిఐ మురళి



అనంతపురం క్రైం ( సూర్య వాస్తవం) : బక్రీద్ సందర్భంగా గోవధ జరగకుండా చూడాలని పోలీసులకు హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. గోవులను తరలించకుండా పోలీసులు చర్యలు తీసుకోవాలని ఆదేశించింది. ఇందులో భాగంగా పత్తికొండ టౌన్ సిఐ మురళీ ముస్లిం మైనారిటీ పెద్దలను ఉద్దేశించి మాట్లాడుతూ రానున్న బక్రీద్ పండగ నాడు గోవధ చేయరాదని హిందువులు ముస్లిమ్స్ కలిసిమెలిసి ఉండి ఒకరినొకరు గౌరవించుకోవాలని మనోభావాలు దెబ్బతినకుండా శాంతియుతంగా బక్రీద్ పండుగను జరుపుకోవాలని పిలుపునిచ్చారు . ఈ కార్యక్రమంలో ముస్లిం పెద్దలు, బిలాల్ మసీద్ కమిటీ సభ్యులు అజ్మతుల్లా ఖాన్ , బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు

# మాయమాటలు చెప్పే వారి మాటలు విని మోసపోకండి

## – ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం



గుంతకల్లు, సూర్య వాస్తవం: తెలుగుదేశం పార్టీ కోసం గతంలో కష్టపడిన వారిని కచ్చితంగా గుర్తిస్తాం ఎందుకంటే తెలుగుదేశం పార్టీ అంటే క్రమశిక్షణకు మారుపేరునా ఉందని ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం పాత్రికేయులు సమావేశం నిర్వహించారు అనంతరం గుమ్మనూ రు జయరాం మాట్లాడుతూ పార్టీ కోసం గతంలో ఎన్నో కష్టాలు పడిన వారిని. కచ్చితంగా గుర్తిస్తాం కొంతమంది. నాయకులు మాపై. లేనిపోని ఆరోపణలు చేస్తున్నారు అవేవీ నమ్మకండి అందరూ కలిసికట్టుగా పనిచేస్తుంటేనే మేము గెలిచాము మాకు ఓటు వేసిన. వారందరికీ ధన్యవాదాలు ఎందుకంటే మాపై నమ్మకాన్ని ఉంచి ప్రత్యక్షంగా గాని పరోక్షంగా గాని చాలామంది అధికారంలోకి రావడానికి చాలామంది కార్యకర్తలు కసితో పని చేశారు కనుక. అలాంటి వారి.రుణం తీర్చుకోలేనిది .అధికారంలోకి వచ్చినంక కొంతమంది నాయకులు కాకుండా మేము అధికారంలోకి వచ్చాము కదా అని ఓటు వేసిన వారు ఎవరిని మర్చి పొమ్మన్నారు.అందరికీ సేవ చేస్తాం నియోజకవర్గంలో కొంతమంది.మాపై చెప్పి పదవులు రేషన్ షాపులు వాలంటీర్లు ఇప్పిస్తామని చెప్పి డబ్బులు వసూలు చేస్తే అలాంటి వారిని తమ దృష్టికి తీసుకు వస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని గుమ్మలూరు జయరాం తెలియజేశారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఎస్సారైటీ, సిఈఎంఎస్‌ల మధ్య ఎంఓయు

ప్రొద్దుటూరు, (సూర్య వాస్తవం): స్థానిక సాయి రాజేశ్వరి ఇన్సిట్యూట్ ఆఫ్ టెక్నాలజి ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం కళాశాల, విశాఖపట్టణం లోని సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఇన్ మారిటైమ్ అండ్ షిప్ బిల్డింగ్ (సిఈఎంఎస్) ఒక అవగాహన ఒప్పందం కుదిరింది. ఈ విషయమై కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పాండురంగన్ రవి మాట్లాడుతూ ఈ ఒప్పందం వలన విద్యార్థులు మరియు అధ్యాపకులు ఇంటర్న్ షిప్‌లు, సర్టిఫైడ్ కోర్సులు, స్వల్పకాలిక ప్రాజెక్టులు, వర్కి షాప్‌లు, ప్లేస్మెంట్ సహాయం, ఎఫ్.డి.పి.లు పరిశోధన, విద్యా కార్యాక్రమాల ద్వారా, ప్రయోజనం పొందుతారని ప్రిన్సిపాల్ వివరించారు. ఈ ఒప్పంద కార్యక్రమంలో సిఈఎంఎస్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ సేతు మాధవన్, చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ గోపికృష్ణ శివమ్, కళాశాల ఛైర్మెన్ బసిరెడ్డి రాజేశ్వర రెడ్డి, కార్యదర్శి వీరకల్యాణ్ రెడ్డి, అధ్యాపకులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.



# కేంద్ర మంత్రివర్గ కూర్పులో రాష్ట్రానికి అన్యాయం

## -పిసిసి మీడియా ఛైర్మన్ తులసిరెడ్డి



కడప సూర్య వాస్తవం బ్యూరో : రాబోవు రోజుల్లో కాంగ్రెస్ పార్టీ నిర్మాణాత్మక రాజకీయ పార్టీగా బాధ్యతాయుతంగా తన పాత్రను పోషిస్తుందని పిసిసి మీడియా ఛైర్మన్ తులసిరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర మంత్రి వర్గ కూర్పులో రాష్ట్రానికి అన్యాయం జరిగిందని పేర్కొన్నారు. 29 మంది పార్లమెంటు సభ్యులు ఉన్న మధ్యప్రదేశ్ కు 5 మంత్రి పదవులు, 28 మంది పార్లమెంటు సభ్యులు ఉన్న కర్ణాటక కు 5 పదవులు, 26 మంది పార్లమెంటు సభ్యులు ఉన్న గుజరాత్‌కు 5 మంత్రి పదవులు, 25 మంది పార్లమెంటు సభ్యులు ఉన్న రాజస్థాన్కు 5 మంత్రి పదవులు ఇవ్వగా, 25 పార్లమెంట్ సభ్యులు ఉన్న ఆంధ్రప్రదేశ్ కు 3 మంత్రి పదవులు ఇవ్వడం మాత్రమే జరిగింది. ఈ విధంగా కేంద్ర మంత్రివర్గం పదవుల్లో రాష్ట్రానికి అన్యాయం జరిగిందన్నారు. తెలుగుదేశం పార్టీ పట్ల నరేంద్ర మోడీ చిన్నచూపు చూడడం జరిగిందన్నారు. కేంద్ర క్యాబినెట్ మంత్రి పదవుల్లో 1 పార్లమెంటు సభ్యులు ఉన్న బీహార్ కు చెందిన హెచ్. ఏ.ఎం. పార్టీకి ఒక క్యాబినెట్ పదవి, 2 పార్లమెంటు సభ్యులు ఉన్న జె.డి.ఎస్.కు ఒక క్యాబినెట్ పదవి, 5 మంది పార్లమెంటు సభ్యులు ఉన్న ఎ.ల్జే.పి.కు 1 క్యాబినెట్ పదవి ఇవ్వగా, 16 మంది పార్లమెంట్ సభ్యులు ఉన్న తెలుగుదేశం పార్టీకి కూడా 1 క్యాబినెట్ ఇవ్వడం జరిగింది. అది కూడా సామాన్యులకు సంబంధం లేని పౌర విమాన శాఖ ఇచ్చారన్నారు. ఒక్క (1) ఎంపీ ఉన్న హెచ్.ఏ.ఎం పార్టీకి ఒక్క (1) క్యాబినెట్ పదవి, రెండు (2) ఎంపీలు ఉన్న జెడిఎస్ కు ఒక్క (1) క్యాబినెట్ పదవి ఇవ్వగా, రెండు (2) ఎంపీలు ఉన్న జనసేన కు ఒక్క పదవి కూడా ఇవ్వలేదన్నారు. ఆంధ్రప్రదేశ్ లో 26 జిల్లాలు ఉండగా నిబంధనల ప్రకారం ముఖ్యమంత్రి తో సహా 26 మందికి మంత్రి పదవులు ఇవ్వవచ్చన్నారు. కానీ కడప జిల్లాకు ఒక్క మంత్రి పదవి కూడా ఇవ్వలేదని ఆరోపించారు. జిల్లాలో తెలుగుదేశం పార్టీ తరపున నలుగురు (4), మిత్రపక్షమైన భారతీయ జనతా పార్టీ తరపున ఒకరు (1) గెలిచినప్పటికీ ఒకరికి కూడా మంత్రి పదవి ఇవ్వకపోవడం శోచనీయమన్నారు. ఇది కడప జిల్లాకు అవమానకరమన్నారు.

# బక్రీద్ పండుగను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి

## -జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మన్ అహ్మద్ ఖాన్

అన్నమయ్య, సూర్య వాస్తవం: బక్రీద్ పండుగను మత సామరస్యంతో ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని, జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మన్ అహ్మద్ ఖాన్ పేర్కొన్నారు. శుక్రవారం కలెక్టరేట్లోని స్పందన హాల్ లో బక్రీద్ పండుగ సందర్భంగా ముస్లిం మత పెద్దలు, వివిధ శాఖల అధికారులతో జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మన్ అహ్మద్ ఖాన్ పీస్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ అన్నమయ్య జిల్లా మత సామరస్యానికి ప్రతీక అని, జూన్17వ తేదీ బక్రీద్ పండుగను ప్రశాంత వాతావరణంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సంతోషంగా జరుపుకోవాలన్నారు. సామాజిక మాధ్యమాలలో వచ్చే వార్తలపై అప్రమత్తంగా ఉండాలని, ఏ చిన్న సమస్య వచ్చినా వెంటనే పోలీస్, రెవెన్యూ అధికారులకు తెలియజేయాలన్నారు. రాయచోటి పట్టణంలో ఉన్న జంతు వధశాలల నందు నీటి సమస్య రాకుండా తగు ఏర్పాట్లు చేయాలన్నారు. జంతువదశాల నందు వచ్చే వేస్ట్ ను






దూరంగా చేయాలని ఎప్పటికప్పుడు పారిశుద్ధ్య పనులు చేపట్టాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. పట్టణంలోని 34 వ వార్డు నందు డ్రైనేజీ కాలువల్లో చెత్త పేరుకుపోయి డ్రైనేజీ నీరంతా రోడ్లపైకి వస్తోందని కాలువలలో మురికిని తొలగించి సమస్య పరిష్కరించాలని 34 వ వార్డు ముస్లిం మత పెద్దలు జాయింట్ కలెక్టర్ కు సూచించారు. వెంటనే ఈ సమస్యను పరిష్కరించాలని జెసి మున్సిపల్ అధికారులకు తెలిపారు. రాయచోటి పట్టణంలో ముస్లిం సోదరులు ఎక్కువగా ఉన్నారని బక్రీదు పండుగను అన్ని మతాల వారు పరస్పరం సహకరించుకొని సోదర భావంతో పండుగను జరుపుకోవాలన్నారు. జిల్లాలో ఎక్కడ ఎలాంటి సంఘటనలు చోటు చేసుకోకుండా అన్ని భద్రతా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఏదైనా సమస్యలు ఉంటే వెంటనే జిల్లా అధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ డాక్టర్ రాజ్ కమల్, డిఆర్ఓ సత్యనారాయణ, ఆర్డిఓలు, మున్సిపల్ కమిషనర్ లు, ముస్లిం మత పెద్దలు, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ కార్యకర్త సుబ్బారావు మృతిపై టిడిపి దుష్ప్రచారం బాధాకరం



ప్రొద్దుటూరు, (సూర్య వాస్తవం): వైసీపీ కార్యకర్త సుబ్బారావు మృతిపై టిడిపి దుష్ప్రచారం బాధాకరమని మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక వైఎంఆర్ కాలనీలో ఆయన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ టిడిపి నాయకులు తమపై గెలవడానికి అబద్ధాలనే నమ్ముకున్నారని, తమ కార్యకర్త మరణం తర్వాత కూడా అబద్దాలతో ప్రక్క దారి పట్టించేయత్నం చేస్తున్నారన్నారు. వారు ప్రస్తుతం అధికార పక్షమని గుర్తించాలన్నారు.రాష్ట్రంలో వైసీపీ ఓటమి, ప్రొద్దుటూరులో తన ఓటమి జీర్ణించుకోలేకే జగన్ అభిమాని, తమ ఆప్తుడు, వైసీపీ కార్యకర్త సుబ్బారావు విజయవాడ కృష్ణా నదిలో దూకి ఆత్మహత్య చేసుకుని మృతి చెందారని ఆవేదన వ్యక్తం చేశారు. సుబ్బారావు గతంలో తాను ఎమ్మెల్యే కాక మునుపు అప్పుగా ఇచ్చారని, అందులో తాను కొంత మొత్తం ఇవ్వాలని తాను మర్చిపోవడం వలనే ఆలస్యం జరిగిందని, ఆ సొమ్ము వారి కుటుంబానికి అందజేస్తామని, వైసీపీ పార్టీ తరపున వారి కుటుంబానికి అండగా వుంటామని స్పష్టం చేశారు. సుబ్బారావు అప్పుల విషయం కానీ, బాధపడే విషయం కానీ తమ దృష్టికి తెచ్చి వుంటే అతనికి ఈ పరిస్థితి వచ్చేది కాదన్నారు. అతను పంపిన లేఖలో తన అంత్యక్రియలకు మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి రావాలని కోరారని, విషయాన్ని కడప ఎంపీ అవినాష్ రెడ్డి దృష్టికి, మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తామని స్పష్టం చేశారు. వారి కుటుంబాన్ని పరామర్శించేందుకు ఆదివారం ఎంపీ అవినాష్ రెడ్డి విచ్చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి, మున్సిపల్ వైస్ ఛైర్మన్ పాతకోట బంగారు మునిరెడ్డి, కౌన్సిలర్లు వరికూటి ఓబుళరెడ్డి, గరిశపాటి లక్ష్మిదేవి, భూమి రెడ్డి వంశీధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


# పిఈఎస్ లో ఘనంగా ప్రపంచ రక్తదాతల దినోత్సవం



కుప్పం, సూర్య వాస్తవం : కుప్పంలోని పీఈఎస్ వైద్య కళాశాలలో శుక్రవారం ప్రపంచ రక్తదాతల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఏటా జూన్ 14 న ప్రపంచ రక్తదాతల దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ కార్యక్రమాన్ని పి ఈ ఎస్ వైద్య కళాశాలలో నిర్వహిస్తున్నారు. ఈ సంవత్సరం ప్రపంచ వ్యాప్తంగా "ప్రాణాలను రక్షించే రక్తదాతలకు ధన్యవాదాలు!" అనే నినాదంతో జరుపుకుంటునట్లు పిఈఎస్ మెడికల్ కళాశాల సూపరింటెండెంట్ డాక్టర్ సుబ్రహ్మణ్య మీడియాకు తెలిపారు.ఈ సందర్భంగా కుప్పం అగస్త్య ఫౌండేషన్‌లో స్వచ్ఛంద రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరాన్ని పిఈఎస్ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ సుబ్రమణ్య, అగస్త్య క్యాంపస్ హెడ్ సురేష్, ప్రొఫెసర్, హెచ్ ఒడి పాథాలజీ డాక్టర్ ఏ.ఎస్ రామస్వామి, పాథాలజీ ప్రొఫెసర్ డాక్టర్ బి ఎన్ కుమార్ గురు, బ్లడ్ సెంటర్ ఇన్‌ఛార్జ్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ శరణ్య శంకర్‌తో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా పిఈఎస్ మెడికల్ కళాశాల సూపరింటెండెంట్ డాక్టర్ సుబ్రహ్మణ్య స్వచ్ఛంద రక్తదానం యొక్క ప్రాముఖ్యతను నొక్కిచెప్పారు.ఈ రక్తదాన సేవలో నిస్వార్ధంగా పాల్గొన్నందుకు ఆయన దాతలందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దాదాపు 35 యూనిట్ల రక్తాన్ని సేకరించినట్లు ఆయన అన్నారు.ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో వక్తృత్వ పోటీలు, వ్యాసరచన పోటీలు, పోస్టర్ ప్రజెంటేషన్, గ్రూప్ డ్యాన్స్ మరియు షార్ట్ వీడియో పోటీలతో పాటు పలు పోటీలు నిర్వహించారు. పిఈఎస్ మెడికల్ కళాశాల అండర్ గ్రాడ్యుయేట్ మరియు పోస్ట్ గ్రాడ్యుయేట్ విద్యార్థులు, కాలేజ్ ఆఫ్ నర్సింగ్, పిఈఎస్ఇన్స్టిట్యూట్ ఆఫ్ పారామెడికల్ మరియు అలైడ్ హెల్త్ సైన్సెస్ కోర్సుల విద్యార్థులు ఈ కార్యక్రమాలలో చురుకుగా పాల్గొన్నారు. ఈ పోటీల్లో విజేతలకు బహుమతుల ప్రదానం చేశారు.పిఈఎస్ వైద్య కళాశాల డీన్, ప్రిన్సిపాల్ డాక్టర్ హెచ్ఆర్ కృష్ణారావు బహుమతులను అందజేసి చురుగ్గా పాల్గొన్న విద్యార్థులను అభినందించారు. స్వచ్ఛంద దాతలందరి మంచి మనసును ఆయన అభినందించారు,పిఈఎస్ మెడికల్ కళాశాలలోని రక్త కేంద్రంలో రక్త యూనిట్లు తగినంత నిల్వలను కలిగి ఉందని, అవసర సమయంలో గ్రామీణ ప్రజలకు సేవలను అందించగలుగుతోందని ఆయన అన్నారు .కార్యక్రమంలో పాథాలజీ విభాగం అధ్యాపకులు డాక్టర్ జయశ్రీ పవార్, డాక్టర్ విద్య, డాక్టర్ కుమార్‌గురు, డాక్టర్ శోభిత, డాక్టర్ శరణ్య శంకర్, డాక్టర్ వీణ, డాక్టర్ మోనీష్ రామ్, డాక్టర్ అర్చన తదితరులు పాల్గొన్నారు.

# ఇసుక అక్రమ రవాణా చేస్తే కఠినమైన చర్యలు తప్పవు

## -ఎన్ఫోర్స్‌మెంట్ సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగరాజు



సిద్ధవటం, సూర్య వాస్తవం :ఇసుక అక్రమ రవాణా చేస్తే కఠినమైన చర్యలు తప్పవని ఎన్ఫోర్స్‌మెంట్ సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగరాజు హెచ్చరించారు. మండలకేంద్రమైన సిద్ధవటం ఎస్.ఈ.బి కార్యాలయంలో శుక్రవారం ఆయన మాట్లాడుతూ సిద్ధవటం మండలంలోని టక్కోలు, దేగనవాండ్లపల్లి గ్రామాలకు చెందిన ట్రాక్టర్లు టక్కోలు పెన్నానది పరివాహక ప్రాంతాల నుంచి ఎటువంటి ప్రభుత్వ అనుమతి లేకుండా అక్రమ ఇసుక రవాణా చేస్తున్నట్లు తమకు ఫిర్యాదులు అందుతున్నాయన్నారు. పెన్నానది పరివాహ ప్రాంతంలో అక్రమ ఇసుక రవాణా జరగకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఇసుకను అక్రమంగా తరలిస్తూ ట్రాక్టర్ పట్టుబడితే సీజ్ చేసి కేసు నమోదు చేస్తామని ఆయన పేర్కొన్నారు.

# రక్తదానం చేసేందుకు యువత స్వచ్ఛందంగా రావాలి

## -మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ మల్లేశ్వరి




పులివెందుల అర్బన్ , సూర్య వాస్తవం : ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా పులివెందుల పట్టణంలోని డాక్టర్ వైయస్ఆర్ సర్వజన ఆసుపత్రి లోని రక్తనిధి కేంద్రం లో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరం లో యువకులు దివ్య డెంటల్ క్లీనిక్ డాక్టర్ అనూప్ రెడ్డితో పాటు 20 మంది స్వచ్ఛందంగా రక్తదానం చేసిన యువకులను సర్వజన ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ మల్లేశ్వరి, ప్రొఫెసర్ డాక్టర్ వరలక్ష్మి, రక్తనిధి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ గీతిక, డాక్టర్ నాహిద్ లు ప్రశంసా పత్రాలు అందజేసి రక్తదాతలను ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్ని దానాల కంటే ప్రాణాలు కాపాడే రక్తదానం దేవుడు మనిషికి ఇచ్చిన గొప్ప వరం అని, కావున 18 సంవత్సరాలు నిండి 60 సంవత్సరాల వయసు కలిగి ఆరోగ్యంగా ఉన్న ప్రతిఒక్కరు రక్తదానం చేసేందుకు ముందుకు రావాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు,నర్సింగ్ సూపరింటెండెంట్ కుముదవల్లి, పార్వతి,హెడ్ నర్స్ విజయనిర్మల,రక్తనిధి ల్యాబ్ టెక్నీషియన్ మహమ్మద్ రఫీ, అన్నమ్మల్ తదితరులు పాల్గొన్నారు.


# భవిత పాఠశాలను సందర్శించిన ఎంఈవో..!



దువ్వూరు, సూర్య వాస్తవం :మండల కేంద్రమైన దువ్వూరులోని తెలుగు గంగ, బంగ్లా ఆవరణం నందు భవిత పాఠశాలను మండల విద్యాశాఖ అధికారి భాస్కర్ సందర్శించడం జరిగింది. శుక్రవారం మండలంలోని దివ్యాంగుల పిల్లలు 200 మంది పిల్లలు ఉండగా భవిత పాఠశాలకు వస్తున్నది దివ్యాంగు పిల్లలు 18 మంది మాత్రమే అని గుర్తించారు.వీరికి ప్రభుత్వం నుంచి వచ్చే సౌకర్యాల గురించి, భవిత పాఠశాల యందు ఫిజీయోథెరఫి, స్పీచ్ థెరపి, బిహేవియిర్ థెరఫీ, మరియు అలవెన్సులు వంటి మొదలకు సౌకర్యాల గురించి తెలియజేయడం జరిగింది. యంఈఓ దివ్యాంగుల పిల్లిల వచ్చే సౌకర్యాలు సదుపాయలను గురించి తెలుసుకాన్నారు బీ పిల్లల తల్లిదండ్రులకు తగిన సలహలు సూచనలు ఇవ్వడం జరిగినది.ఈ కార్యక్రమంలో భవిత పాఠశాల ఉపాధ్యాయులు వీరాస్వామి, విజయ,ఆయా, పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో తీసుకువెళ్లడమే ముఖ్యమంత్రి చంద్రబాబు ధ్యేయం

ప్రొద్దుటూరు, (సూర్య వాస్తవం): రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో తీసుకువెళ్లడమే ముఖ్యమంత్రి చంద్రబాబు ధ్యేయమని ఎమ్మెల్యే వరదరాజులరెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక నెహ్రూ రోడ్డు లోని ఎమ్మెల్యే కార్యాలయంలో ఆయన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ అభివృద్ధే ధ్యేయంగా పనిచేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారని, గత ప్రభుత్వం కక్షపూరిత చర్యలు చేసిందని, తమ ప్రభుత్వం అలాంటి పనులు చేయదని స్పష్టం చేశారు. కూటమి కలయిక వలన రాష్ట్రంలో ప్రభంజనం సృష్టించామన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో అత్యంత మెజారిటీ టీడీపీ గెలుపొందిందని, ముఖ్యమంత్రిగా చంద్రబాబు బాధ్యతలు చేపట్టగానే మేనిఫెస్టోలో ఐదు అంశాలపై సంతకం చేశారని, సూపర్ సిక్స్ పథకాలపై మొదటి క్యాబినెట్ మీటింగ్‌లో నిర్ణయం తీసుకుంటారని వివరించారు. 2029 కి వైసీపీ పార్టీ ఉండదని, ఇప్పటికే కాంగ్రెస్ లో విలీనం చేయడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని తెలిపారు. గత ముఖ్యమంత్రి కేవలం నవరాత్నాలు తప్పా మరే అభివృద్ధి చేయలేదన్నారు. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో తీసుకువెళ్లడమే ముఖ్యమంత్రి ధ్యేయమన్నారు. ప్రభుత్వ ఇళ్ల నిర్మాణం పై త్వరలోనే ప్రభుత్వం నిర్ణయంత తీసుకుంటుందని, పెండింగ్ బిల్లులపై అన్ని శాఖలతో సమన్వయం చేసి బిల్లుల విడుదలకు కృషి చేస్తానని తెలిపారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య, మాజీ మున్సిపల్ ఛైర్మన్ ఆసం రఘురామిరెడ్డి, తెదేపా పట్టణ అధ్యక్షుడు ఇవి సుధాకర్ రెడ్డి, మాజీ అధ్యక్షుడు ఘంటశాల వెంకటేశ్వర్లు కామిశెట్టి బాబు చౌడం వెంకటకొండయ్య కౌన్సిలర్ వంగనూరు మురళీధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# ప్రతి రక్తదాత ఒక నిజమైన హీరో

## • ప్రతి ఒక్కరూ రక్తదానానికి ముందుకు రావాలి
## • జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి





అనంతపురం క్రైం ( సూర్య వాస్తవం,) ప్రపంచ రక్త దాతల దినోత్సవం పురస్కరించుకొని అనంతపురం జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో నగరంలోని ఓల్డ్ టౌన్ లో ఉన్న రెడ్ క్రాస్ సొసైటీ ఆఫీస్ లో శుక్రవారం రక్తదాన శిబిరాల నిర్వాహకులకు అభినందన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రెడ్ క్రాస్ సొసైటీ అనంతపురం బ్రాంచ్ ప్రెసిడెంట్ మరియు జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్, నగరపాలక సంస్థ కమిషనర్ మేఘ స్వరూప్, అసిస్టెంట్ కలెక్టర్ బొల్లిపల్లి వినూత్న, రెడ్ క్రాస్ సొసైటీ ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ మెంబర్ కాపు రామచంద్రారెడ్డి పాల్గొన్నారు. జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ చైర్ పర్సన్ కాపు భారతి సభాధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సప్తగిరి క్యాంపర్ ప్రైవేట్ లిమిటెడ్ వారి సహకారంతో రెడ్ క్రాస్ సొసైటీ ఆవరణలో ఏర్పాటుచేసిన శుద్ధజల కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ రక్తదానానికి ముందుకు రావాలని, రక్తదానం చేసిన ప్రతి ఒక్కరూ హీరోలే అని పేర్కొన్నారు. జిల్లాలో ఉన్నటువంటి ప్రతి ఒక్కరూ తమ వంతుగా రక్తదానానికి ముందుకు వచ్చి రక్తదానం చేయాలన్నారు. అలాగే భవిష్యత్తులో కూడా రక్తదానం శిబిరాలు నిర్వహించి ఎక్కువ మొత్తంలో రక్తం అందించి ప్రాణాపాయంలో ఉన్నటువంటి వాళ్ళకి సకాలంలో రక్తం అందించి ప్రాణాలు కాపాడాలన్నారు. ముఖ్యంగా మహిళలు ప్రసవం సమయంలో రక్తం అందక చాలా ఇబ్బందులకు గురవుతున్నారు, అలాంటి సమయంలో రక్తం అందించి తల్లి, బిడ్డ యొక్క ప్రాణాలను కాపాడాలని పేర్కొన్నారు. అలాగే రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని సీజనల్ వ్యాధుల దృష్ట్యా డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులను ఎదుర్కోవడానికి అందరూ సంసిద్ధంగా ఉండాలన్నారు. నగరపాలక సంస్థ కమిషనర్ మేఘ స్వరూప్ మాట్లాడుతూ రక్తదానం యొక్క ఆవశ్యకత వివరించి 2024 ప్రపంచ బ్లడ్ డోనర్స్ డే యొక్క ప్రధాన అంశం యొక్క అంశం థాంక్యూ బ్లడ్ డోనర్స్ అని తెలియజేశారు. రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ కాపు భారతి మాట్లాడుతూ మీరు దానం చేసే ఒక యూనిట్ రక్తం ద్వారా ముగ్గురు నిండు ప్రాణాలను కాపాడవచ్చన్నారు. రక్తం దానం చేయడం ద్వారా ఆరోగ్యంగా ఉంటారన్నారు .ఈ సందర్భంగా రెడ్ క్రాస్ సొసైటీ సంస్థకు తమ వంతుగా సేవలు అందించిన సప్తగిరి కాంపర్ వైస్ ప్రెసిడెంట్ హనీఫ్ ని, జిల్లా వైద్యాధికారి డా.ఈ.బి.దేవి మరియు డి.సి.హెచ్.ఎస్. డా.పాల్ రవికుమార్, డిఎల్ఏటీఓ అనుపమ జేమ్స్ ని, ఆలంబన జనార్ధన్ ని జిల్లా కలెక్టర్ సన్మానించడం జరిగింది. అలాగే గత సంవత్సరం కాలంలో రెడ్ క్రాస్ సొసైటీ యొక్క సంయుక్త ఆధ్వర్యంలో స్వచ్ఛంద సంస్థల సహకారంతో రక్తదాన శిబిరాలు నిర్వహించిన నిర్వాహకులకు జ్ఞాపికలను అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వివిధ సంస్థల ప్రతినిధులు, రెడ్ క్రాస్ మేనేజ్మెంట్ కమిటీ సభ్యులు, రక్త దాతలు, వాలంటీర్లు పాల్గొన్నారు.

# రక్తదానం చేసేందుకు యువత స్వచ్ఛందంగా రావాలి

## –మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ మల్లేశ్వరి




పులివెందుల అర్బన్ , సూర్య వాస్తవం : ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా పులివెందుల పట్టణం లోని డాక్టర్ వైయస్ఆర్ సర్వజన ఆసుపత్రి లోని రక్తనిధి కేంద్రంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరం లో యువకులు దివ్య డెంటల్ క్లీనిక్ డాక్టర్ అనూప్ రెడ్డి తో పాటు 20 మంది స్వచ్ఛందంగా రక్తదానం చేసిన యువకులను సర్వజన ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ మల్లేశ్వరి, ప్రొఫెసర్ డాక్టర్ వరలక్ష్మి, రక్తనిధి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ గీతిక, డాక్టర్ నాహిద్ లు ప్రశంసా పత్రాలు అందజేసి రక్తదాతలను ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్ని దానాల కంటే ప్రాణాలు కాపాడే రక్తదానం దేవుడు మనిషికి ఇచ్చిన గొప్ప వరం అని, కావున 18 సంవత్సరాలు నిండి 60 సంవత్సరాల వయసు కలిగి ఆరోగ్యంగా ఉన్న ప్రతిఒక్కరు రక్తదానం చేసేందుకు ముందుకు రావాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు,నర్సింగ్ సూపరింటెండెంట్ కుముదవల్లి,పార్వతి,హెడ్ నర్స్ విజయనిర్మల,రక్తనిధి ల్యాబ్ టెక్నీషియన్ మహమ్మద్ రఫీ,అన్నమ్మల్ తదితరులు పాల్గొన్నారు.

# వేంపల్లి సిఐ పై చర్యలు తీసుకోవాలి

## –వేంపల్లి సీఐపై ఎస్పీకి ఫిర్యాదు చేసిన టిడిపి నాయకుడు భూమిరెడ్డి సాయి



వేంపల్లి , సూర్య వాస్తవం : పులివెందుల నియోజకవర్గం, వేంపల్లి మండలం సీఐచాంద్ భాషా చేస్తున్న అరాచకాలపై కడప జిల్లా ఎస్పీ సిద్ధార్థ కౌశల్ ను టిడిపి నాయకుడు భూమిరెడ్డిసాయి శ్రీనివాస్ రెడ్డి శుక్రవారంకలిసి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగవేంపల్లి మండలం సీఐ చాంద్ భాషా చట్టానికి వ్యతిరేకంగా పనిచేస్తూ, తెలుగుదేశం పార్టీ నాయకులు పై , కార్యకర్తలపై అక్రమ కేసులు పెట్టి వేధిస్తున్నాడని, తెలుగుదేశం పార్టీ నాయకులు అమ్మి రెడ్డి కృష్ణారెడ్డి ని అనేక విధాలుగా వేధించి, అతనిపై అక్రమంగా రౌడీ షీట్ కేసులు పెట్టి వేధిస్తున్నాడని ఆయనకు తెలిపారు. అలాగే సీఐ చేసిన అవినీతి అక్రమాలపై విచారణ జరిపి అతనిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని కడప జిల్లా ఎస్పీ సిద్ధార్థ కౌశల్ ను కోరడం జరిగింది అని ఆయన తెలిపారు.

# కాంట్రాక్ట్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించండి

## – యోగివేమన యూనివర్సిటీ వి.సీ తో జనసేన పార్టీ నాయకులు మాదాసు మురళీ



ప్రొద్దుటూరు, (సూర్య వాస్తవం): జిల్లా కేంద్రమైన కడప నగరంలోని యోగివేమన యూనివర్సిటీ లోని వైస్ ఛాన్సలర్ చింత సుధాకర్‌తో శుక్రవారం ప్రొద్దుటూరులోని యోగివేమన ఇంజనీరింగ్ కాలేజీ కాంటాక్ట్ అధ్యాపకుల వేతనాల, ఇతర సమస్యల పై జనసేన పార్టీ నాయకుడు మాదాసు మురళీ మాట్లాడారు. గత రెండు సంవత్సరాలుగా వై.సి.పీ పాలకుల చేతిలో ప్రొద్దుటూరు ప్రిన్సిపాల్, యూనివర్సిటీ రిజిస్టర్ వారి ఇష్టాను సరంగా ప్రవర్తించి జీఓ 110 అమలు చేయకుండా జీతాబత్యాలు చెలించలేదని, కొంతమంది అధ్యాపకులకు కేవలం రెండు సంవత్సరాల లోనే సాధ్యం కాని పిహెచ్ డి పూర్తి చేసి సర్టిఫికెట్ అందించలేక ఉద్యోగం నుంచి తొలిగిస్తామని విచిత్ర ధోరణితో ప్రిన్సిపాల్, రిజిస్టర్ వ్యవహరిస్తున్నారని, వీటి పై జోక్యం చేసుకొని, ఉద్యోగులకు న్యాయం చేయాలని వి.సి తో వివరించినట్లు ఆయన తెలిపారు.అనంతరం వి.సి సోమవారం లోపు కచ్చితంగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు.విసి ని కలిసిన వారిలో జనసేన పార్టీ సైనికులు రాజ శేఖర్, రవి,వాసుదేవు, రాజు, తెలుగుదేశం నాయకులు కోదండరాం, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# ఆకస్మికంగా పలు విత్తన దుకాణాల్లో తనిఖీ చేసిన నంద్యాల మండలం వ్యవసాయ అధికారులు..




నంద్యాల జూన్ 14 (సూర్య వాస్తవం) : అంతర్గత తనిఖీ అధికారుల బృందం సహాయ వ్యవసాయ సంచాలకులు, ఆత్మ కూరు వారు శ్రీ ఆంజనేయ ,వ్యవసాయ అధికారి ప్రవీణ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో నంద్యాల మండల వ్యవసాయ అధికారి ప్రసాద రావు తో కలిసి ఆకస్మికంగా పలు విత్తన దుకాణాలలో తనిఖీ చేయడం జరిగింది. తనిఖీలో భాగంగా పలు విత్తన దుకాణాల యందు స్టాక్ రిజిస్టర్,బిల్ బుక్స్, పలు పత్రాలు తనిఖీ చేయడం జరిగింది. తనిఖీలో భాగంగా సహాయ వ్యవసాయ సంచాలకులు రిజిస్టర్ నిర్వహణలో పలు సూచనలు చేయడం జరిగింది. ఈ సందర్భంగా సహాయ వ్యవసాయ సంచాలకులు ఆత్మకూరు వారు శ్రీ ఆంజనేయ మాట్లాడుతూ విత్తన దుకాణాల యజమానులు 1. అనుమతి ఉన్న విత్తనాలు మాత్రమే విక్రయించాలని, 2.సరైన ధృవ పత్రాలు కలిగి ఉండాలని, నాణ్యమైన విత్తనాలు రైతులకు అందించాలని, 3.ఓఖీఖ కంటే ఎక్కువ ధరకు విక్రయించారాదని, 4. అదేవిధంగా విత్తనం కొన్న ప్రతీ రైతుకు రశీదు ఇవ్వాలని చెప్పడం జరిగింది. 5.స్టాక్ బోర్డు ప్రతీరోజూ అప్డేట్ చెయ్యాలని అదేవిధంగా స్టాక్ బుక్ మరియు గ్రౌండ్ బ్యాలెన్స్ సరిగా ఉండేట్లు చూసుకోవాలని హెచ్చరించడం జరిగింది.విత్తన చట్టం 1966 కి అనుగుణంగా అన్ని పాటించి వ్యాపారం చేస్కోవాలని అలా లేనిచో విత్తన చట్టం 1966 ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించడం జరిగినది.

# జగన్ పై గోరంట్ల ఫైర్

రాజమండ్రి (సూర్య వాస్తవం): వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు , మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డిపై తెలుగుదేశం సీనియర్ నేత గోరంట్ల బుచ్చయ్య చౌదరి ఫైర్ అయ్యారు.రాజమండ్రిలో మీడియాతో మాట్లాడుతూ.. ఒక్క ఛాన్స్ అంటూ వచ్చిన జగన్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని నాశనం చేశారని, నవరత్నాల పేరుతో ప్రజలను మోసం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు.జగన్మోహన్ రెడ్డి చర్యలతో తెలుగు జాతి తీవ్రంగా నష్టపోయిందని, ఇప్పుడు రాష్ట్రాన్ని బాగుచేయాల్సిన అవసరం ఉందని గోరంట్ల బుచ్చయ్య చౌదరి అభిప్రాయపడ్డారు. ఆ బాధ్యత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తీసుకున్నారని అన్నారు. సీఎంగా బాధ్యతలు తీసుకుంటూనే చంద్రబాబు పనులు ప్రారభించారని, ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీల మేరకు పలు కీలక ఫైళ్లపై సంతకాలు చేశారని, భారీగా ఉద్యోగాల భర్తీకి పనులు ప్రారంభించారని బుచ్చయ్య చౌదరి వ్యాఖ్యానించారు.40ఏళ్ల తన అనుభవానికి మంత్రి పదవి వస్తుందని ఆశించానని.. అయినా మంత్రి పదవి రాలేదని తనకు అసంతృప్తి లేదని రాజమండ్రి రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్యచౌదరి అన్నారు. సీఎం చంద్రబాబు మాటతప్పలేదు.. మడమ తిప్పలేదని.. తొలి సంతకంతోనే ఎన్నికల హామీలు నెరవేర్చారని, జగన్ సహా దోపిడీ చేసిన అధికారులను శిక్షించాలని బుచ్చయ్య చౌదరి కోరారు.

## విద్యార్థులకు పాఠ్య పుస్తకాల, నోట్ పుస్తకాల పంపిణీ

డోన్ (సూర్య వాస్తవం): విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, నోట్ పుస్తకాలు పంపిణి చేసారు, స్థానిక డోన్ పట్టణం లో పాతపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు శుక్రవారం ఉదయం ప్రధానోపాధ్యాయులు వెంకట సుబ్బారెడ్డి అధ్యక్షతన విద్యార్థులకు పాఠ్య పుస్తకాలను పంపిణీ చేశారు,ఈ సందర్భంగా ఆయన పాఠశాల విద్యార్థుల ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో, ఇష్టపడి చదివితే మంచి ఫలితం ఉంటుందన్నారు. ఉపాధ్యాయులు చెప్పే పాఠ్యవిషయాలను శ్రద్ధతో విని చదివి, అర్థం కాని విషయాలను ఉపాధ్యాయులతో మళ్ళీ తెలుసుకొని రాణించాలన్నారు. గత సంవత్సరం మన పాఠశాల యందు 600 మార్కులకు 570 మార్కులతో తేజవర్ధన్ మొదటి స్థానంలో,568 మార్కులతో ఉదయకుమార్ రెండవ స్థానంలో నిలవడమే కాకుండా, డోన్ మండలం నందలి అన్ని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలకు టాపర్లుగా నిలిచి, పాఠశాలకు మంచి పేరు తెచ్చారన్నారు. విద్యార్థులు బాగా చదువుకుని లక్ష్యాన్ని సాధించడానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు వెంకట రమణ, సుబ్బారాయుడు, సంజీవరెడ్డి,భూకాంత రెడ్డి, బాబు, శ్రీనివాసులు, రఘునాథ్, రమేష్, శ్రీనివాసులు, విజయకుమార్, దేవేంద్రప్ప, తదితరులు పాల్గొన్నారు.

## పలు కాలనీల అభివృద్ధిపై ఎమ్మెల్యే సమీక్ష

మేడ్చల్ (సూర్య వాస్తవం): అల్వాల్ మున్సిపల్ సర్కిల్ కార్యాలయంలో మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో కార్పొరేటర్లు, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు , మచ్చ బొల్లారం, అల్వాల్, వెంకటాపురం డివిజన్ల కాలనీ , బస్తీల లలో ప్రజా సమస్యల పరిష్కారం కొరకు అల్వాల్ సర్కిల్ మున్సిపల్ ఇన్చార్జి డిప్యూటీ కమిషనర్ కి వినతి పత్రాలు అందజేసి అభివృద్ధి పనుల గురించి సమీక్ష సమావే శం నిర్వహించారు.. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అల్వాల్ సర్కిల్ డివిజన్లోని పలు కాలనీ బస్తీలలో ప్రజా సమస్యను తన దృష్టికి తీసుకురాగా సంబంధిత మున్సిపల్ ప్రిన్సిపల్ సెక్రెటరీ, కమిషనర్, జోనల్ కమిషనర్ ,డిప్యూటీ కమిషనర్, ఉన్నతాధికారులకు తెలియ జేశానని. సమస్యలను పరిష్కరించాలని మరల మరల (రిమైండర్) లేఖలు రాస్తు న్నానని సమస్యలు పరిష్కరించాలని .. బీటీ,సీ సీ రోడ్ ప్యాచ్ వర్క్ లు పలు కాలనీ లలో బాక్స్ డ్రైనేజీ, స్ట్రోమ్ వాటర్ డ్రైనేజీ, సీసీ రోడ్లు, బీటీ రోడ్లు కమ్యూనిటీ హాళ్లు నిర్మాణం, జరుగుతున్న పనులను, గురించి చర్చించారు. ఈ కార్యక్రమంలో అల్వాల్ మున్సిపల్ సర్కిల్ ఇన్చార్జి డిప్యూటీ కమి షనర్ మల్లయ్య (మల్లారెడ్డి) ఈ.ఈ శ్రీ కాంతి, టౌన్ ప్లానింగ్ ఏసిపి సాంబయ్య, డి.ఈ. కార్తీక్, రంజిత్ కుమార్ రెడ్డి, అసిస్టెంట్ ఇంజనీర్లు అరుణ్, వివిధ శాఖల మున్సిపల్ అధికారులు, వెంకటాపురం కార్పొరేటర్ సబితా అనిల్ కిషోర్ గౌడ్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కృష్ణా జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం

మొదటి పేజీ తరువాయి

మినీ వ్యాన్ ఢీకొని ఆరుగురు మృతి చెందగా.. నలుగురికి తీవ్ర గాయాలయ్యాయి. జిల్లా కలెక్టర్, ఎస్పీ, మాజీ ఎంపీ కొనకళ్ల నారాయణరావులతో కలిసి జిల్లా ప్రభుత్వాస్పత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను మంత్రి కొల్లు రవీంద్ర పరామర్శించారు. సీఎం చంద్రబాబు ఆదేశాల మేరకు మృతులు ఒకొక్కరికి రూ.5లక్షలు చొప్పున మొత్తం రూ.30 లక్షలు ఎక్స్ గ్రేషియా అందిస్తామని కొల్లు రవీంద్ర వెల్లడించారు. ఎక్స్ గ్రేషియా మొత్తాన్ని ఈ రోజు సాయంత్రం లోపు అందజేస్తామని తెలిపారు. రోడ్డు ప్రమాదంలో ఆరుగురు మృతి చెందడం పట్ల తీవ్ర విచారం వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు అన్ని విధాలా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఇటువంటి ప్రమాదాలు జరగకుండా అన్ని చర్యలు తీసుకుంటామని మంత్రి కొల్లు రవీంద్ర వెల్లడించారు.

# బ్రాహ్మణ వెల్లంల ప్రాజెక్టు పంప్ హౌస్, ప్రాజెక్టు రిజర్వాయర్ ను పరిశీలించిన మంత్రి కోమటిరెడ్డి

నల్గొండ జూన్ 14 (సూర్య వాస్తవం) : మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి శుక్రవారం బ్రాహ్మణ వెల్లంల ప్రాజెక్టు పంప్ హౌస్, ప్రాజెక్టు రిజర్వాయర్ ను పరిశీలించారు. మంత్రి వెంట కలెక్టర్ దాసరి హరిచందన, ఎస్పీ చందనా దీప్తి, ఎమ్మెల్యే వేముల వీరేశం తదితరులున్నారు. కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం వచ్చి పదేళ్లైనా అసలైన రాష్ట్రం డిసెంబర్ 3న వచ్చింది. విద్యారంగంపై కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేకమైన దృష్టి. పాఠశాల నుండి విశ్వవిద్యాలయం వరకు విద్యా వ్యవస్థను పటిష్ట పరచడమే ప్రభుత్వ ధ్యేయం. ప్రగతి భవన్, ఫామ్ హౌస్కే పరిమితమై, కూలిపోయిన కాళేశ్వరం ప్రాజెక్టు కట్టిన మాజీ సీఎం చదువు గురించి ఏనాడూ పట్టించుకోలేదు. దక్షిణ తెలంగాణను చిన్నచూపు చూశాడనడానికి నిదర్శనమే మొన్నటి లోక్ సభ ఫలితాలు. వచ్చే మూడేళ్లలో విద్యావ్యవస్థలో విప్లవాత్మకమైన మార్పులు తెస్తాం. మల్లారెడ్డి అనురాగ్ గురునానక్ యూనివర్సిటీల పేరు మీద దోచుకుంటున్నారు. మూడు –నాలుగేళ్లలో మూసీ నదిని సుందరీకరిస్తాం . రాబోయే నాలుగున్నరేళ్లలో తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలోనే మోడల్ గా తీర్చిదిద్దుతామని అన్నారు.

# మరిపెడ ఆలయంలో ఖమ్మం ఎంపి ప్రత్యేక పూజలు..

డోర్నకల్ జూన్ 14 (సూర్య వాస్తవం) : మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలంలోని రామాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి. అనంతరం ఎంపి మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందించనున్నట్టు పేర్కొన్నారు. ఎంపి తో పాటు కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు నూకల నరేష్ రెడ్డి,ఖమ్మం జిల్లా నాయకులు ముప్పు విజయ్ బాబు.డోర్నకల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# సినిమా

## బెంగుళూరు రేవ్ పార్టీ.. జైలు నుంచి విడుదలైన హేమ..




బెంగళూరు రేవ్ పార్టీ కేసులో సినీ నటి హేమ అరెస్టయిన సంగతి తెలిసిందే. ఈ కేసులో ఆమెకు బెంగుళూరు కోర్టు షరుతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది. తాజాగా ఆమె శుక్రవారం జైలు నుంచి విడుదలయ్యారు. హేమ నుంచి డ్రగ్స్‌ను స్వాధీనం చేసుకోలేదని, ఘటన జరిగిన పది రోజులకు వైద్య పరీక్షలు నిర్వహించారని హేమ తరపు న్యాయవాది వాదనలు వినిపించారు. డ్రగ్స్ తీసుకున్నట్లు పోలీసులు సాక్ష్యాలు అందించలేదని న్యాయస్థానం దృష్టికి తీసుకువెళ్లారు. అటు.. హేమ పార్టీలో పాల్గొన్నట్లు ఆధారాలను బెంగళూరు సీసీబీ న్యాయవాది కోర్టుకు అందజేశారు. వాదనలను విన్న స్పెషల్ కోర్టు న్యాయమూర్తి షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేశారు. ఈ కేసులో జూన్3న అరెస్టైన హేమ.. ఇవాళ జైలు నుంచి విడుదలయ్యారు.మే 19న బెంగళూరు ఎలక్ట్రానిక్స్ సిటీలోని ఓ ఫామ్‌హౌస్‌లో రేవ్ పార్టీ జరగ్గా.. ఇందులో దాదాపు వంద మందికి వరకు పాల్గొన్నారు. వీరందరి బ్లడ్ శాంపిల్స్ పరీక్షించగా.. 59 మంది పురుషులు, 27 మంది మహిళలకు డ్రగ్స్ పాజిటివ్ వచ్చింది. మొత్తం 103 మంది పాల్గొన్న పార్టీలో.. సూత్రధారులుగా భావిస్తున్న వారిని అరెస్టు చేశారు బెంగుళూరు పోలీసులు. ఇందులో సినీ నటి హేమకు కూడా పాజిటివ్ రావడం..దీంతో ఆమెను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. విచారణ అనంతరం నటి హేమ బెయిల్ కోసం అప్లై చేసుకోవడంతో వాదనల తర్వాత ఆమెకు షరతులతో కూడిన బెయిల్ వచ్చింది. ఇవాళ హేమ విడుదల అయ్యారు.

## గుండె పొరలను తట్టే మాటలు చెప్పిన విజయ్ సేతుపతి..



ఎలాంటి ఫిల్మ్ బ్యాగ్రౌండ్ లేని ఓ మధ్యతరగతి కుటుంబానికి చెందిన అబ్బాయి. ఆర్థిక సమస్యల నుంచి బయటపడేందుకు చిన్న వయసులోనే దుబాయ్ లాంటి దేశంలో చిన్న ఉద్యోగం చేసిన కుర్రాడు. ఇప్పుడు కోట్లాది మంది అభిమానుల గుండెల్లో తనకంటూ ఓ స్థానం సంపాదించుకున్నాడు. దక్షిణాది స్టార్ హీరో.. అయినా ఏమాత్రం తలపొగరు లేని హీరో. సెలబ్రిటీ అనే గర్వం లేని ఎప్పటికీ ఓ సాదాసీదా మనిషిలా కనిపించే నటుడు. అతడే మక్కల్ సెల్వన్ విజయ్ సేతుపతి. నటనపై ఆసక్తి.. అలాగని హీరోగానే కనిపించాలని కాకుండా కథ నచ్చితే ఎలాంటి పాత్రనైనా పోషించేందుకు ముందుండే హీరో. ప్రస్తుతం దేశంలోనే అత్యధిక ఫాలోయింగ్ ఉన్న హీరోలలో విజయ్ సేతుపతి ఒకరు. ఎప్పుడూ శాంతంగా మాట్లాడే విజయ్ సేతుపతి తాజాగా ఓ ఇంటర్వ్యూలో హార్ట్ టచింగ్ కామెంట్స్ చేశాడు. ఓ కుర్రాడిని మిస్ అవుతున్నానంటూ విజయ్ చెప్పిన మాటలు ఇప్పుడు అందరు ఎమోషనల్ అవుతున్నారు. ఇంతకీ విజయ్ అంతగా ఏం చెప్పారో చూద్దామా. ఇటీవల విజయ్ సేతుపతి ప్రధాన పాత్రలో నటించిన మహారాజా చిత్రం అడియన్స్ ముందుకు వచ్చింది. ఈ మూవీ ప్రమోషన్లలో భాగంగా టాలీవుడ్ యంగ్ హీరో సుహాస్?కు స్పెషల్ ఇంటర్వ్యూ ఇచ్చాడు. ఇందులో సుహాస్ అడిగిన ప్రశ్నలకు ఆసక్తికర విషయాలు చెప్పుకొచ్చాడు. అలాగే విజయ్ సేతుపతి చెప్పిన కొన్ని మాటలు ఇప్పుడు అభిమానులకు భావోద్వేగానికి గురిచేస్తున్నాయి. సుహాస్ మాట్లాడుతూ.. ఇప్పుడు ఈ క్షణం మీరు ఎవరిని మిస్ అవుతున్నార్ సార్ అడగ్గా.. విజయ్ ఎమోషనల్ కామెంట్స్ చేశారు. "నన్ను నేనే మిస్ అవుతున్నాను.. అప్పట్లో ఓ కుర్రాడు ఉండేవాడు. అతడు చాలా అమాయకుడు.. అసలు ఏదైనా సాధించాలనే కలుల కూడా ఉండేవి కాదు. కనీసం జీవితంలో ఏం చేయాలి అనే క్లారిటీ కూడా లేని అబ్బాయి అతడు. ఫస్ట్ ఇయర్ కాలేజీలో చదువుతున్నప్పుడు సెకండ్ ఇయర్ సిలబస్ ఏంటీ అనేది కూడా తెలియని అబ్బాయి. ఫ్రెండ్స్ అందరూ ఇది సెకండ్ ఇయర్ సిలబస్ అని చెబితే నాకు తెలియదని ఆన్సర్ ఇచ్చేవాడిని. చదువు, ఆటలు ఇలా ఎందులోనూ తోపు కాదు. కాలేజీ రోజుల్లో కనీసం అమ్మాయితో కూడా మాట్లాడేవాడిని కాదు. అప్పుడు చాలా సిగ్గు. కానీ జీవితంలో ఏదో పెద్దగా సాధించాలనే కోరిక మాత్రం ఆ కుర్రాడిలో ఉండేది. అదిఎలా చేయాలనేదిమాత్రం తెలీదు. పెద్ద కలలు కూడా ఉండేవి కాదు. కేవలం తన పేదరికం నుంచి బయటపడాలి అనుకునేవాడు. ఆ కుర్రాడు ఇప్పుడు లేడు. వాడు చాలా క్యూట్. వాడినే నేను మిస్ అవుతున్నాను. ఆ నన్నే నేను మిస్ అవుతున్నాను" అంటూ విజయ్ సేతుపతి చెబుతూ ఎమోషనల్ అయ్యారు.


## ఈ ముద్దుగుమ్మా సొగసుకి ఫిదా అయినా అందం..



30 అక్టోబర్ 1998న మహారాష్ట్ర రాష్ట్ర రాజధాని ముంబై నగరంలో జన్మించింది అందాల ముద్దుగుమ్మ అనన్య పాండే. ఈ వయ్యారి తండ్రి చుంకీ పాండే కూడా బాలీవుడ్ నటుడు, తల్లి భావన పాండే కాస్ట్యూమ్ డిజైనర్ గా పని చేస్తున్నారు. ఆమెకు రైసా అనే చెల్లెలు ఉంది. తాత శరద్ పాండే హార్ట్ సర్జన్. మామ చిక్కి పాండే వ్యాపారవేత్త, అత్త డీన్నే పాండే వెల్నెస్ కోచ్. ముంబైలోని ప్రముఖ ధీరూభాయ్ అంబానీ ఇంటర్నేషనల్ స్కూల్‌లో పాఠశాల నుంచి డిగ్రీ వరకు చదువుకుంది ఈ వయ్యారి భామ.టైగర్ ష్రాఫ్, తారా సుతారియా జంటగా నటించిన హిందీ చిత్రం స్టూడెంట్ ఆఫ్ ది ఇయర్ 2తో చలన చిత్ర అరంగేట్రం చేసింది. తర్వాత పతి పత్నీ ఔర్ వోలో కార్తీక్ ఆర్యన్, భూమి పెడ్నేకర్‌లతో కలిసి 1978లో వచ్చిన ది సమె నేమ్ చిత్రం రీమేక్‌లో కనిపించింది.2020లో ఇషాన్ ఖట్టర్ సరసన యాక్షన్ చిత్రం ఖాలీ పీలీలో కథానాయకిగా నటించింది. తర్వాత 2022 గెహ్రైయాన్ లో కనిపించింది. అదే ఏడాది విజయ్ దేవరకొండకి జోడిగా లైగర్ అనే తెలుగు సినిమాతో టాలీవుడ్ వెండితెరకు పరిచయం అయింది.


# ఆరోగ్యం

## షుగర్ కంట్రోల్ కావటం లేదా? అయితే వీటిని ట్రై చేసి చూడండి!!



ప్రస్తుతం మన సమాజాన్ని పట్టిపీడిస్తున్న అతిపెద్ద మహమ్మారి దయాబెటిస్. దేశవ్యాప్తంగానే కాదు ప్రపంచవ్యాప్తంగానూ దయాబెటిస్ బాధితులు రోజురోజుకి పెరిగిపోతున్నారు. ఏ ఇంట్లో చూసినా షుగర్ పేషెంట్స్ ఉంటున్న పరిస్థితి ఉంది. టైప్2 దయాబెటిస్ ఇప్పుడు చిన్న పెద్ద తేడా లేకుండా ప్రతి ఒక్కరిని ఇబ్బంది పెడుతోంది. మన ఆహారపు అలవాట్లు, మన జీవనశైలి, విపరీతంగా పెరిగిన పనిఒత్తిడి వంటి కారణాలు మనలను టైప్ 2 దయాబెటిస్ బారిన పడేలా చేస్తున్నాయి. ఇక దయాబెటిస్ బారిన పడిన వారికి చాలా మందికి బ్లడ్ షుగర్ ను కంట్రోల్ చేయడం పెద్ద కష్టంగా మారుతుంది. అయితే మధుమేహాన్ని అదుపు చేయడం కోసం మందులు, ఇన్సులిన్ వాడుతున్న వారు మధుమేహం కంట్రోల్ కావడం లేదని ఆందోళన చెందే బదులు వ్యక్తిగతంగా తీసుకోవలసిన కొన్ని జాగ్రత్తలు తీసుకుంటే మంచిది. టైప్ 2 దయాబెటిస్ తో బాధపడుతున్న వారు ప్రతిరోజు భోజనం చేసిన తరువాత దాల్చిన చెక్క పొడిని నీళ్లలో కలిపి తీసుకోవాలి. ఇలా తీసుకుంటే రక్తంలో చక్కెర స్థాయిలు అదుపులోకి వస్తాయి. రక్తంలో చక్కెర అదుపులోకి రావాలంటే ఆహారంలో తృణధాన్యాలను భాగం చేసుకోవాలి. తృణధాన్యాలు తినేవారు, బ్రౌన్ రైస్, ఓట్స్, బార్లీ వంటివి తినేవారు బ్లడ్ షుగర్ ను కంట్రోల్ చేసుకోగలుగుతారు. తాజా ఆకుకూరల్లో ముఖ్యంగా పాలకూర, బచ్చలి కూర, మెంతికూర, గోంగూర వంటివి తరచూ తీసుకుంటూ ఉండాలి. వీటిని తినడం వల్ల షుగర్ కంట్రోల్ అవుతుంది. మునగాకులో హైపర్ గ్లైసిమిక్స్ పై పోరాడే గుణాలు ఉంటాయి. కనుక షుగర్ కంట్రోల్ కావాలంటే మునగాకు ని ఆహారంలో భాగం చేసుకోవాలి. కాకరకాయల రసాన్ని కానీ, కాకరకాయల కూరను కానీ ఆహారంలో భాగంగా చేసుకుంటే చక్కెర స్థాయిలు తగ్గుతాయి. ఉసిరి జ్యూస్ లేదా ఉసిరి పొడిని నిత్యం తీసుకోవడం వల్ల కూడా చక్కెర స్థాయిలు తగ్గుతాయి. పసుపుని ప్రతిరోజు ఆహారంలో భాగంగా చేసుకుంటే అది మన శరీరంలోని ఇన్సులిన్ స్థాయిలను పెంచి, షుగర్ ని తగ్గిస్తుంది.

## ఈ అనారోగ్యాలున్న వారు అరటిపండ్లు తినకూడదు!!



అరటి పండ్లు.. అరటి పండ్లలో పోషకాలు సమృద్ధిగా ఉంటాయి. అరటి పండ్లు తినడం ఆరోగ్యానికి మంచిదని చెబుతారు. అయితే అరటి పండ్లు ఆరోగ్యా నికి ఉపయోగకరంగా ఉన్నప్పటికీ ప్రతిరోజు అరటి పండ్లను తీసుకోవడం వల్ల ఆరోగ్య సమస్యలతో బాధపడే వారికి హాని కలుగుతుంది. ఎటువంటి అనారోగ్య సమస్యలు ఉన్నవారు అరటి పండ్లు తినకూడదు? అరటి పండ్లు తింటే వారికి కలిగే దుష్ప్రభావాలు ఏమిటి? వంటి అనేక వివరాలను ప్రస్తుతం మనం తెలుసుకుందాం. అరటిపండ్లలో అధిక మొత్తంలో సహజ చక్కెర ఉంటుంది. కాబట్టి అరటి పండ్లను దయాబెటిస్ ఉన్నవారు ఎక్కువగా తినకూడదని సలహా ఇస్తారు. అంతేకాదు జీర్ణ సంబంధమైన వ్యాధులతో బాధపడే వారు కూడా అరటి పండ్లను తినకూడదు. దయాబెటిస్‌తో బాధపడుతున్న వారు వారికి రక్తంలో చక్కెర మరింత పెరిగి తీవ్ర అనారోగ్య సమస్యలను ఎదుర్కోవాల్సి వస్తుందని, మధుమేహ వ్యాధిగ్రస్తులు అరటి పండ్లను తినకుండా ఉంటే మంచిదని సలహా ఇస్తున్నారు. ఆరోగ్య నిపుణుల అభిప్రాయం ప్రకారం ఆస్తమా లేదా మరే ఇతర శ్వాసకోశ సమస్యలతో బాధపడుతున్న వారు అరటి పండ్లను తినకుండా ఉంటే మంచిది. అంతేకాదు విపరీతమైన జలుబు, దగ్గుతో బాధపడుతున్న వారు కూడా అరటి పండ్లను తినకూడదు. అలర్జీ వంటి సమస్యలు ఉన్నవారు కూడా అరటి పండ్లకు దూరంగా ఉండాలి. మైగ్రేన్‌తో బాధపడే వారు అరటి పండ్లను తినకుండా ఉంటేనే మంచిది. మైగ్రేన్‌తో బాధపడేవారు అరటిపండ్లను తినకుండా ఉండాలి. ఇది మైగ్రేన్ సమస్యను మరింత పెంచుతుంది. ఇక అజీర్ణ సమస్యలు ఉన్నవారు అరటి పండ్లను చాలా తక్కువగా తినాలి. ఎక్కువ అరటి పండ్లు తింటే జీర్ణ సమస్యలు మరింత పెరుగుతాయి. మలబద్ధకం సమస్య ఉన్నవారు కూడా అరటిపం డును తినకుండా ఉండాలి.

## బిర్యానీ ఆకులతో చుండ్రును తగ్గించుకోవచ్చు తెలుసా.. జుట్టు పొడవుగా పెరుగుతుంది



ఆ నీటిలో ఒక చెంచా కొబ్బరి నూనె వేసి జుట్టుకు, తలకు బాగా పట్టించి మసాజ్ చేయాలి. సుమారు గంటపాటు అలాగే వదిలేసి తలస్నానం చేయాలి. క్రమం తప్పకుండా ఇలా చేస్తూ ఉంటే..స్కాల్ప్ ఇన్ఫెక్షన్లు, మొటిమలు, డ్రైనెస్ తగ్గిపోతుంది. జుట్టులో తేమ అలాగే ఉంటుంది. కొబ్బరి నూనె వాడటం వల్ల జుట్టు మూలాలు బలపడతాయి.

# క్రీడలు

## సూపర్-8కి చేరిన అఫ్ఘాన్.. కివీస్ ఔట్.. రేసులో ఇంగ్లండ్





టీ20 ప్రపంచ కప్‌లో గ్రూప్- నుంచి అఫ్ఘానిస్థాన్ సూపర్-8కి చేరుకుంది. ఇప్పటికే ఆతిథ్య వెస్టిండీస్ కూడా తుదిదశకు అర్హత సాధించిన సంగతి తెలిసిందే. తాజాగా పాపువా న్యూగినీపై అద్భుత విజయం సాధించిన అఫ్ఘాన్ ప్రస్తుతం తన గ్రూప్‌లో అగ్రస్థానంలో కొనసాగుతోంది. దీంతో న్యూజిలాండ్ టోర్నీ నుంచి నిష్క్రమించింది. ఆ జట్టు ఆడాల్సిన చివరి రెండు మ్యాచ్‌లు ఇక నామమాత్రమే. ఉగాండా, పాపువా న్యూగినీ కూడా ఇంటిముఖం పట్టాయి. ఈ గ్రూప్‌లో అగ్రస్థానంతో ఎవరు సూపర్ - 8లో ఆడతారనేది తేలాలంటే మాత్రం అఫ్ఘాన్-విండీస్ మ్యాచ్ పూర్తయ్యే వరకు ఆగాల్సిందే. ఇందులో ఎవరు గెలిస్తే వారిదే టాప్ ప్లేస్. రెండు జట్లూ ఆరేసి పాయింట్లతో ఉన్నప్పటికీ.. నెట్‌రన్‌రేట్ కారణంగా అఫ్ఘాన్ ముందుంది. తొలుత బ్యాటింగ్ చేసిన న్యూగినీ 19.5 ఓవర్లలో 95 పరుగులకే ఆలౌటైంది. ఆ జట్టులో కిప్లిన్ డొరిగా (27) మాత్రమే కొద్దిసేపు నిలదొక్కుకున్నాడు. అతడితోపాటు టోని ఉరా (11), అలీ నావో (13) మాత్రమే రెండంకెల స్కోరు చేశారు. అఫ్ఘాన్ బౌలర్ ఫరూఖీ (3/16), నవీన్ ఉల్ హక్ (2/4), నూర్ అహ్మద్ (1/14) అదరగొట్టారు. అనంతరం లక్ష్య ఛేదనలో మాత్రం కష్టపడాల్సి వచ్చింది. 15.1 ఓవర్లలో మూడు వికెట్లను నష్టపోయి.. లక్ష్యాన్ని ఛేదించింది. ఓపెనర్లు గుర్బాజ్ (11), ఇబ్రహీం జద్రాన్ (0) త్వరగా ఔటయ్యారు. అయితే, గుల్బాదిన్ నైబ్ (49లి) ఓ వైపు క్రీజ్‌లో కుదురుకున్నాడు. ఒమర్జాయ్ (13), మహమ్మద్ నబీ (16లి)తో కలిసి జట్టును గెలిపించాడు. అత్యుత్తమ బౌలింగ్ ప్రదర్శన చేసిన ఫరూఖీ 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డును సొంతం చేసుకున్నాడు.

## తొలి బంతికే విరాట్ వికెట్.. అదొక భావోద్వేగ క్షణం




భారత్ తరపున అండర్-19 క్రికెట్ ఆడిన పేసర్ సౌరభ్ నేత్రవల్కర్ ఇప్పుడు అమెరికాలో ఫేమస్. టీ20 ప్రపంచకప్‌లో యూఎస్ఏ జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తున్న అతడు పాక్‌ను ఓడించడంలో కీలకపాత్ర పోషించాడు. భారత్‌పైనా రెండు వికెట్లు తీసి సత్తా చాటాడు. స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీని తొలి బంతికే ఔట్ చేసి ఆశ్చర్యపరిచాడు. మరొక ఓవర్‌లో కెప్టెన్ రోహిత్‌ను పెవిలియన్‌కు చేర్చాడు. కోహ్లీని గోల్డెన్ డక్ చేయడంపై సౌరభ్ స్పందించాడు. ఇవాళ ఐర్లాండ్‌తో యూఎస్ఏ గ్రూప్ స్టేజ్‌లో తన చివరి మ్యాచ్ ఆడనుంది. ఈక్రమంలో ప్రెస్ కాన్ఫరెన్స్‌లో అతడు మాట్లాడాడు. "ఇద్దరు స్టార్లను ఔట్ చేయడం ఇప్పటికీ నమ్మలేకపోతున్నా. నా సంతోషాన్ని మాటల్లోనూ వర్ణించలేకపోతున్నా. యూఎస్ఏ గత రెండు మ్యాచుల్లో టాప్ జట్లతో తలపడింది. విరాట్ కోహ్లీ వికెట్ తీయడం మాత్రం జీవితంలో మరిచిపోలేను. తొలి బంతికే ఔట్ చేయడం నాకొక భావోద్వేగ క్షణం. ఆఫ్ స్టంప్‌నకు అవతల బంతిని విసిరి ఫలితం రాబడదామని ప్రయత్నించా. అందుకు తగ్గట్టుగానే వికెట్ దక్కడం ఆనందంగా ఉంది. సూర్యకుమార్ యాదవ్ నాకు అండర్-15 నుంచి తెలుసు. మేమిద్దరం కలిసి ఆడాం. విరాట్ నాకు వ్యక్తిగతంగా తెలియదు. కానీ, మ్యాచ్ అనంతరం నన్ను అభినందించాడు" అని సౌరభ్ తెలిపాడు. జూన్ 15న (శనివారం) కెనడాతో భారత్ గ్రూప్ స్టేజ్‌లో చివరి మ్యాచ్ ఆడనుంది. దీనికి వేదిక ఫ్లోరిడా. దీంతో న్యూయార్క్ నుంచి భారత ఆటగాళ్లు అక్కడికి చేరుకున్నారు. అయితే, భారీ వర్షాలు పడుతుండటంతో మ్యాచ్ నిర్వహణపై సందిగ్ధత నెలకొంది. టీమ్ఇండియా ప్రాక్టీస్ సెషన్ కూడా రద్దైంది. మరోవైపు ఇవాళ ఇదే మైదానంలో యూఎస్ఏ-ఐర్లాండ్ మ్యాచ్ ఉంది. ఒకవేళ ఈ మ్యాచ్ రద్దైతే మాత్రం యూఎస్ఏ 'సూపర్-8' దశకు చేరుకుంటుంది. అప్పుడు పాక్ ఇంటిముఖం పడుతుంది. దీంతో తన చివరి మ్యాచ్ (జూన్ 16న) నామమాత్రమే కానుంది. ఒకవేళ యూఎస్ఏ ఓడిపోయి.. పాక్ గెలిస్తే ఎవరు మెరుగైన రన్‌రేట్‌ను కలిగిఉంటారో వారికి 'సూపర్-8' అవకాశం దక్కుతుంది.




IRS PUBLICATIONS, 13-2-819-2, RAMBO RESIDENCE, RTC BUS STAND ROAD, SRINIVAS NAGAR, ANANTAPUR ANANTAPUR,
ANDHRA PRADESH, 515001 GSTIN: 37AAJFI5233N1ZY TEL:7672042522 - EDITOR : M. IRSHADBEG - CELL - 918500425222.